జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 15, మే 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

# ఈ పోటు.. ఎవరిపై వేటు?

- అహంకారం వర్సెస్ ఆత్మాభిమానం
- జగన్ సర్కారుపై వెల్లువెత్తిన ప్రజావ్యతిరేకత
- ఒక్క హైదరాబాద్ నుంచే 10 లక్షల మంది ఓటర్లు రాక
- బెంగళూరు, చెన్నై నుంచి మరో 6 లక్షల మంది ఓటర్లు
- జగన్‌పై కసితోనే ఏపీకి వచ్చిన ఆ ఓటర్లు
- దానినే ధృవీకరించిన టీవీ9
- ఉద్యోగుల ఓట్లలో 90 శాతం కూటమికే
- మధ్య, ఎగువ మధ్య తరగతి ఓటు కూటమికే
- కూటమి వైపు మొగ్గిన కమ్మ-కాపు-బ్రాహ్మణ-వైశ్య-క్షత్రియ వర్గాలు
- బీసీలో పాత ఓటర్లు కూటమి వైపు.. కొత్త ఓటర్లు వైసీపీ వైపు మొగ్గు
- ఎస్సీ-ఎసీ-మైనారిటీలలో వైసీపీ ఓట్లు చీల్చిన కాంగ్రెస్
- మహిళల ఓట్లలో భారీ చీలిక
- టీడీపీకి బహిరంగ మద్దతు ప్రకటించిన ముస్లిం సంస్థలు
- గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలులో రెడ్ల ఓట్లలో చీలిక
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పై ప్రజల్లో వెల్లువెత్తిన తిరుగుబాటు
- పోలింగ్ రోజున పేలిన ల్యాండ్ టైట్లింగ్, పట్టాపుస్తకాలపై జగన్ ఫొటో బాంబు

(మార్తి సుబ్రహ్మణ్యం)

ప్రతి ఏటా ఊళ్లలో జాతర్లు జరుగుతుంటాయి. దానికి ఎక్కడెక్కడో నివసించే ఆ ఊరివాళ్లంతా కట్టకట్టుకుని వచ్చి, ఆ సంబరాల్లో పాల్గొంటారు. మందు-విందుతో చిల్లయి, మళ్లీ వెళ్లిపోతుంటారు. ఇది మనం చిన్నప్పటి నుంచి చూస్తున్నదే. అయితే రెండు రోజుల క్రితం ఏపీలో, అలాంటి జాతర దృశ్యాలు, పోలింగ్ సందర్భంలో దర్శించాం. అదేదో తమ ఊరి తిరనాళ్ల లెక్క, లక్షలమంది తరలివెళ్లి ఓటుకు పోటెత్తారు.

హైదరాబాద్ నుంచి దాదాపు 10 లక్షలు, బెంగళూరు-చెన్నై నుంచి మరో 6 లక్షల మంది ఓటర్లు జనసునామీలా తరలివచ్చి, ఓటేసిన దృశ్యం చూసిన తర్వాత కూడా.. ఇంకా ఏపీలో ఎవరు గెలుస్తారని ప్రశ్నించిన వాడు, అమాయకుడి కింద లెక్క. కావాలంటే జగన్ జపం చేసే టీవీ9 ఏం చెప్పిందో చూడండి. పరాయి రాష్ట్రాల నుంచి తరలివచ్చిన ఓటర్లలో 98 శాతం టీడీపీకే ఓటేశారని సెలవిచ్చింది.

మిగతా.. 2లో

## గవర్నరుకు చంద్రబాబు లేఖ

- కాంట్రాక్టర్లకు నగదు మళ్లింపును నిలుపుదల చేయండి
- లబ్ధిదారులకు జమ చేసేలా ఆదేశాలు ఇవ్వండి

అమరావతి, మహానాడు:

టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు మంగళవారం రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు లేఖ

మిగతా.. 2లో

## నానిపై వైకాపా మూక దాడిని ఖండిస్తున్నా

- టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

మంగళగిరి,మహానాడు:

చంద్రగిరి టిడిపి అభ్యర్థి పులివర్తి నానిపై వైకాపా మూక దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. ప్రజా స్వామ్య ఎన్నికల వ్యవస్థలో గెలుపు ఓటములు సహజం. అపజయం తప్పదనే సంకేతాలతో వైకాపా తన ఫ్యాక్షన్ విషసంస్కృతికి తెరలేపింది. పద్మావతి మహిళ యూనివర్సిటీలో స్ట్రాంగ్ రూమ్ పరిశీలించేందుకు వచ్చిన పులివర్తి నానిపై వైకాపా మూక దాడి దిగ్భ్రాంతికి గురిచేసింది. నాని అన్నతో మాట్లాడాను. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందిం చాలని సూచించాను. పోలీసులు వైకాపా మూకలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను.

## చంద్రగిరి టీడీపీ అభ్యర్థి నానిపై వైసీపీ హత్యాయత్నం

బీరు సీసాలపై పులవర్తి నానిపై దాడి

ఆసుపత్రికి తరలింపు - చంద్రగిరిలో ఉద్రిక్తం

తిరుపతి:,మహానాడు:

స్ట్రాంగ్ రూంల వద్ద భద్రతగా ఉన్న తెలుగుదేశం పార్టీ నేతలపై వైసీపీ నేతలు దాడులకు పాల్పడుతున్నారు. తాజాగా చంద్రగిరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానిపై వైసీపీ నేతలు హత్యా యత్నానికి పాల్పడ్డారు.

నానితో పాటు ఆయన సతీమణి పులివర్తి సుధారెడ్డిపై కొంతమంది వైసీపీ శ్రేణులు దాడికి పాల్పడ్డారు. పద్మావతి మహిళా యూనివర్సిటీలోని స్ట్రాంగ్ రూమ్ దగ్గర ఈ ఘటన చోటుచేసుకుంది. స్ట్రాంగ్ రూము వద్ద ఈవీఎంలను తారుమారు చేసే యత్నం జరుగుతున్నట్టు సమాచారం రావడంతో పులివర్తి నాని అక్కడకు

మిగతా.. 2లో

## వారణాసిలో మోదీ నామినేషన్ దాఖలు

లక్నో:

ప్రధాని నరేంద్ర మోదీ వారణాసిలో ఇవాళ నామినేషన్ దాఖలు చేశారు.. వారణాసి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ప్రధాని నరేంద్ర మోదీ తన నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, ఎన్డీఏ నేతలు హాజరయ్యారు. వారణాసి నుంచి మూడోసారి నామినేషన్ దాఖలు చేశారు.

నామినేషన్ కంటే ముందు ప్రధాని మోదీ గంగా నది తీరంలో ఉన్న దశాశ్వమేధ ఘాట్‌లో ప్రత్యేక పూజలు

చేశారు. వేద మంత్రోచ్ఛరణల మధ్య ఆయన గంగా హారతి నిర్వహించారు.

ప్రధాని మోదీతో పూజారి రామణ్ పూజలు చేయించారు. దేశ సంక్షేమం కోసం గంగా పూజ చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. మూడవ సారి మోదీ ప్రధాని కావాలని, దేశ ప్రఖ్యాతలు ప్రపంచ వ్యాప్తంగా వెలిగి పోవాలని కోరుకున్నట్లు పూజారి రామణ్ వెల్లడించారు.అన్ని దశల ఎన్నికల్లో ప్రధాని మోదీకి ఘన విజయం లభించాలని ఆశీర్వదించినట్లు మరో పూజారి సంతోష్ నారయన్ తెలిపారు.

దశాశ్వమేధ ఘాట్‌లో పూజలు నిర్వహించిన తర్వాత, మోదీ ప్రత్యేక క్రూయిజ్

మిగతా.. 2లో

# కాయ్ రాజా కాయ్

- గెలుపు గుర్రాలపై భారీ బెట్టింగులు
- వందలకోట్లలో బెట్టింగులు
- సై అంటున్న తెలుగుదేశం శ్రేణులు
- వెనుకాడుతున్న వైసీపీ

(వాసిరెడ్డి రవిచంద్ర)

ఏపీలో సార్వత్రిక ఎన్నికలు ముగిశాక బెట్టింగులు జోరందుకున్నాయి. రాష్ట్రంలో ఎన్ని సీట్లు వస్తాయి? అధికారం ఎవరికి వస్తుంది? జిల్లాలో ఎన్ని సీట్లు వస్తాయి? మా నియోజక వర్గంలో మెజార్టీ ఎంత? తెలుగుదేశం అధినేత చంద్రబాబుకు కుప్పంలో ఎంత మెజార్టీ వస్తుందో ..పులివెందులలో జగన్‌కు ఎంత మెజార్టీ వస్తుంది ..మంగళగిరిలో లోకేష్ మెజార్టీ అంత రాదు.

గుడివాడలో కొడాలి నాని ఓడిపోతాడు- గెలుస్తాడు. గన్నవరంలో వంశీ ఓడిపోతాడు. ఉండిలో రఘురామ

మిగతా.. 2లో

## తెలంగాణ ఫలితాల్లో కాంగి'రేసు'

- పార్లమెంటులోనూ అసెంబ్లీ ఫలితాలే
- 13 సీట్లలో గెలుపు ధీమా
- ఐదు శాతం ఓటు బ్యాంకు పెరిగిందన్న అంచనా
- గెలుపు లెక్కలపై కాంగ్రెస్ కూడికలు తీసివేతలు

(గంటా రాంబాబు)

రాష్ట్రంలో అత్యధిక సీట్లను గెలుచుకుంటామని కాంగ్రెస్ పార్టీ అంచనా వేసుకుంది. అన్ని చోట్ల పోలింగ్ తమకు

మిగతా.. 2లో

వేల కోట్లు అప్పు తెచ్చి జగన్ రెడ్డి బినామీ కాంట్రాక్టర్లకు దోచిపెట్టే కుట్ర

3 లో

ఆనాడు అల్లూరి.. ఈనాడు కనుమూరి!

4 లో

కారంపూడిలో అనుచరులతో పిన్నెల్లి సోదరుడి బీభత్సం



7 లో

కేసీఆర్ డాక్టర్‌ను పక్కన పెట్టుకో...

8 లో

జనం గుండె చప్పుడు
# మహానాడు
2
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 15, మే 2024

## కాయ్ రాజా కాయ్

(మొదటిపేజీ తరువాయి..)

కృష్ణంరాజు పదివేల పైగా మెజార్టీతో గెలుస్తాడు. ఎంపీ పెమ్మసానికి లక్ష పైగా మెజార్టీ వస్తుంది. కృష్ణదేవరాయ 50వేలకు పైగా మెజార్టీ వస్తుంది- రాదు! నరసరావు పేటలో అరవింద బాబు గెలుస్తున్నాడు. మెజార్టీ 5000 రాదు.

దర్శిలో కూటమి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి గెలుస్తుంది. మాచర్లలో బ్రహ్మారెడ్డి గెలుస్తున్నాడు. జీవీ ఆంజనేయులుకు వినుకొండలో 15 వేలకు పైగా మెజార్టీ వస్తుంది. పెదకూర పాడులో భాష్యం ప్రవీణ్‌కు 10,000కు పైగా మెజార్టీ వస్తుంది. గుంటూరు టు లో కూటమి అభ్యర్థి గల్ల మాధవి గెలుస్తుంది. సత్తెనపల్లిలో కన్నా లక్ష్మీనారాయణ 25,000తో గెలుస్తున్నాడు.

ఇలా.. బెట్టింగుల జోరు గుంటూరు జిల్లాలో జోరు అందుకుంది. పార్టీ నాయకులు- కార్య కర్తలు ఎదురెదురుగా బెట్టింగులు వేసుకోవడం ఒక లెక్క అయితే, మరో లెక్క కూడా ఉంది. ఏకంగా బోర్డులోనే ఓట్లల్లో బెట్టింగులు వేస్తు న్నారు. మంగళవారం బోర్డ్‌లో తెలుగుదేశానికి 104 వస్తాయని వస్తాయని - 101 రావని, వైసీపీకి 74 రావని- 77 వస్తాయని, తెలుగు దేశానికి 88వస్తాయని- 85 రావని, జాతీయ స్థాయిలో బెట్టింగు నిర్వహించే వెబ్‌సైట్లు, ప్రైవేటు వ్యక్తులతో బెట్టింగ్ రాయుళ్లు పందాలు కడుతున్న పరిస్థితి.

గుంటూరు, తూర్పు-పశ్చిమ గోదావరి- నెల్లూరు- విశాఖ జిల్లాల్లో అయితే భారీ స్థాయిలో బెట్టింగులు జరుగుతున్నాయి. ప్రధానంగా ఉభయ గోదావరి జిల్లాల్లో పొలాలను, పందాలకు గ్యారెంటీగా చూపిస్తుండటం విశేషం. ఈ రెండు జిల్లాల్లోనే దాదాపు 500 కోట్ల బెట్టింగులు జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇక విశాఖ-నెల్లూరు- గుంటూరు-కృష్ణా జిల్లాల్లో కూడా దాదాపు వెయ్యికోట్లకు పైగా, బెట్టింగులు జరుగుతు న్నాయంటున్నారు. ప్రకాశం, అనంతపురం జిల్లాల్లో చిన్న స్థాయిలోనయినా కోట్ల రూపాయల్లో బెట్టింగులు జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.

అయితే తెలుగుదేశం వారు బెట్టింగులకు సై అంటున్నారు. వైసీపీ మాత్రం వెను కా డుతున్నట్లు చెబుతున్నారు. లక్ష బెట్టింగ్ కాస్తే లక్షన్నర ఇవ్వాలని.. ఇలా అభద్రతతో వైసీపీ శ్రేణులు- నాయకులు, బెట్టింగుకు ముందుకు రావడంలేదని.. ఏకపక్షంగా కూటమి వైపే ఉందని, బెట్టింగులు జరుగుతున్న తీరు స్పష్టం చేస్తోంది.

ఏది ఏమైనా గుంటూరు జిల్లాలో కూటమి అభ్యర్థులకు అనుకూల పవనాలు వీ స్తున్నాయి. గుంటూరు జిల్లాలో వైసీపీకి మూడు కంటే రావని ఎక్కువ పందాలు నడిచాయి. తెలుగు దేశానికి 15 వస్తాయని పందాలు పెట్టారు. ఇలా ఎన్నికలు ముగిశాక కోట్లలో బెట్టింగులు నడుస్తున్నాయి.

## తెలంగాణ ఫలితాల్లో కాంగి'రేసు'

(మొదటిపేజీ తరువాయి..)

అనుకూలంగా జరిగిందని, ఓటర్లు తమ ప్రజాపాలనను ఆశీర్వదించారని ధీమాతో ఉంది.

ఇప్పటివరకు ఉన్న సర్వేల రిపోర్టులు, పార్టీ నేతల అభిప్రాయాలు, వివిధ వర్గాల నుంచి అందిన సమాచారం ప్రకారం ఈ ఎన్నికల్లో రాష్ట్రంలో 13 సీట్లు పక్కాగా గెలుస్తామనే అంచనాకు వచ్చింది. మంగళవారం ఉదయం టీపీసీసీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన నివాసంలో పార్టీ ముఖ్య నేతలు, ఎమ్మెల్యేలు, అభ్యర్థులు, నియోజకవర్గాల ముఖ్య నేతలతో మాట్లాడి పోలింగ్ జరిగిన తీరును సమీక్షించారు.

అన్ని చోట్ల ఓటింగ్ కాంగ్రెస్ కు అనుకూలంగా జరిగిందని, వంద రోజుల కాంగ్రెస్ ప్రజా పాలనకు ఓటేసేందుకు ప్రజలు మొగ్గు చూపారని నేతలు అభిప్రాయపడ్డారు. అన్ని వర్గాల నుంచి సానుకూలత వ్యక్తమైందని అంచనాకు వచ్చారు.

అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజక వర్గాల్లో కాంగ్రెస్ ఓట్ల శాతం పెరుగుతుందని ధీమాతో ఉన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు 39.40 శాతం ఓట్లు వచ్చాయి. అప్పటితో పోలిస్తే 4 నుంచి 5 శాతానికి మించి పార్టీ ఓటు బ్యాంకు తప్పకుండా పెరుగుతుందని విశ్లేషించుకున్నారు.

వివిధ సర్వేల నుంచి అందిన ఫీడ్ బ్యాక్ ప్రకారం 13 సీట్లలో కాంగ్రెస్ అభ్యర్థులు పక్కాగా గెలిచే అవకాశాలున్నాయని అంచనాకు వచ్చింది. మిగతా నియోజకవర్గాల్లో ఫలితాలు అంచనా వేసేలా లేవని అభిప్రాయానికి వచ్చింది.

కొన్ని నియోజకవర్గాల్లో బీజేపీ రెండో స్థానానికి పోటీ పడిందని, బీఆర్ఎస్ ఎక్కడ కూడా పోటీలో కనిపించలేదని తమకు అందిన సమాచారాన్ని విశ్లేషించుకున్నారు.

నల్గొండ, భువనగిరి, ఖమ్మం, వరంగల్, మహబూబాబాద్, పెద్దపల్లి, నిజామాబాద్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, మెదక్, జహీరాబాద్, చేవెళ్ల, సికింద్రాబాద్ సీట్లలో పార్టీ అభ్యర్థులు గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.

మిగతా నియోజకవర్గాల్లో సానుకూలత ఉన్నప్పటికీ ఓటర్ల నాడి అంచనాకు చిక్కలేదనే అభిప్రాయానికి వచ్చారు.

## చంద్రగిరి టీడీపీ అభ్యర్థి నానిపై
# వైసీపీ హత్యాయత్నం

(మొదటిపేజీ తరువాయి..)

వచ్చారు. ఈ సమయంలో వైసీపీ కార్యకర్తలు భారీగా ఉండటం చూసిన నాని వారిని ప్రశ్నించారు. అయితే ఈ సమ యంలో వారు ఒక్కసారిగా నానిపై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో నాని భద్రతా సిబ్బందికి గాయాలవ్వగా, కారు ధ్వంసమైంది.

దాడిని నిరసిస్తూ కూటమి నేతలు వర్సిటీ ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళనకు దిగారు. పులివర్తి నాని కారు ధ్వంసం, గన్‌మెన్ ధరణికి తీవ్ర గాయాలయ్యాయి. 150 మందికిపైగా రాడ్లు, కత్తులతో వచ్చి దాడి చేసి భయాభ్రాంతులకు గురిచేశారని ఎన్డీఏ కూటమి నేతలు ఆరోపించారు.

నడవలూరు సర్పంచి గణపతి, రామాపురానికి చెందిన వైసీపీ నేత భాను అతని అనుచరుల ఆధ్వర్యంలో ఈ దాడి జరిగిందని వాపోయారు. ఈ ఘటనను చెవిరెడ్డి పిరికిపంద చర్యగా అభివర్ణించారు.

ఓటమి భయంతోనే దాడులకు దిగారని విరుచుకుపడ్డారు. చెవిరెడ్డికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దాడికి పాల్పడిన వైసీపీ మూకలను అరెస్టు చేసే వరకు ఆందోళన విరమించేది లేదని కూటమి నేతలు, కార్యకర్తలు స్పష్టం చేశారు.

దాడి సమాచారం తెలుసుకున్న ఎన్డీఏ కార్యకర్తలు మహిళా వర్సిటీ ప్రాంగణానికి చేరుకున్నారు. నిందితులు అక్కడే ఉన్నారనే సమాచారంతో పద్మావతి మహిళా వర్సిటీ చెట్టు పక్కల గాలింపు చర్యలు చేపట్టారు. దాడి జరిగిన ప్రాంతంలో ఉన్న ఓ కారులో వైసీపీ జెండాలు, మద్యం బాటిళ్లు, మారణాయుధాలు ఉండటంతో ఆ కారును ధ్వసం చేశారు.

మహిళా విశ్వవిద్యాలయం ప్రాంగణంలో స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేసిన ప్రదేశంలో వైసీపీ గూండాలు మారణాయుధాలతో యథేచ్ఛగా తిరుగుతుంటే పోలీసులు ఏం చేస్తున్నారని నాని, కూటమి నేతలు ప్రశ్నించారు. ఈ ఘటనతో మహిళా వర్సిటీ ప్రాంగణం రణరంగంలా మారింది. భారీగా పోలీసు బలగాలు చేరుకుని పరిస్థితిని అదుపు చేశాయి. ఈ ఘటనతో స్ట్రాంగ్ రూం వద్ద భద్రతపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

## ఏపీలో రికార్డు స్థాయిలో
# పోలింగ్

అమరావతి:

సార్వత్రిక ఎన్నికల్లో ఏపీలో భారీ పోలింగ్ నమోద్కెంది. రాష్ట్ర వ్యాప్తంగా 81.3 శాతం పోలింగ్ నమోద్కెంది. పోస్టల్ బ్యాలెట్లతో కలుపుకుంటే ఇది 83 శాతం దాటే అవకాశం ఉంది. సోమవారం అర్ధరాత్రి వరకు ఓటింగ్ కొనసాగింది. 2019లో 79 శాతం పైనే నమోదు కాగా ఈసారి 83 శాతం దాటే అవకాశం కనిపిస్తుండటంతో పెరిగిన ఓటింగ్ ఎవరికి అనుకూలమో ఆయా పార్టీలు లెక్కలు వేస్తున్నాయి. ఆయా జిల్లాలో పోలింగ్ వివరాలు ఇలా ఉన్నాయి.

| | |
|---|---|
| కోనసీమ జిల్లా | 83.19 |
| అల్లూరి జిల్లా | 63.19 |
| ఏలూరు జిల్లా | 83.04 |
| సత్యసాయి జిల్లా | 82.77 |
| చిత్తూరు జిల్లా | 82.65 |
| ప్రకాశం జిల్లా | 82.40 |
| బాపట్ల జిల్లా | 82.33 |
| కృష్ణా జిల్లా | 82.20 |
| అనకాపల్లి జిల్లా | 81.63 |
| పశ్చిమగోదావరి జిల్లా | 81.12 |
| నంద్యాల జిల్లా | 80.92 |
| విజయనగరం జిల్లా | 79.41 |
| తూర్పుగోదావరి జిల్లా | 79.31 |
| అనంతపురం జిల్లా | 79.25 |
| ఎన్టీఆర్ జిల్లా | 78.76 |
| కడప జిల్లా | 78.72 |
| పల్నాడు జిల్లా | 78.70 |
| నెల్లూరు జిల్లా | 78.10 |
| తిరుపతి జిల్లా | 76.83 |
| కాకినాడ జిల్లా | 76.37 |
| అన్నమయ్య జిల్లా | 76.12 |
| కర్నూల్ జిల్లా | 75.83 |
| గుంటూరు జిల్లా | 75.74 |
| శ్రీకాకుళం జిల్లా | 75.41 |
| మన్యం జిల్లా | 75.24 |
| విశాఖ జిల్లా | 65.50 |

## ఈ పోటు..
# ఎవరిపై వేటు?

(మొదటిపేజీ తరువాయి..)

అంతలావు వైసీపీ మిత్రమీడియానే.. ఆ వచ్చిన వాళ్లంతా టీడీపీకే ఓటేశారని ధృవీకరించిన తర్వాత, ఇక దానిపై చర్చ వృధా. వాదన కంఠశోష, వృషణాయాసం!

అసలు అన్ని లక్షలమంది చీమలపుట్టల్లా, ఆంధ్రా వైపు ఎందుకు కదిలారన్నదే చర్చించాల్సిన అంశం. హైదరా బాద్‌లో ఓటు ఉన్న వాళ్లు కూడా, అక్కడ ఓటు వేయకుండా.. అంత ఎండలో, రవాణా సౌకర్యం లేకపోయినా ఏది దొరికినా దానిలో దానిని అందుకుని, చిక్కినబస్సు చిక్కినట్లు ఏపీ వైపు ఎందుకు వెళ్లారన్నది మరో ప్రశ్న. జగన్ ఐదేళ్ల పాలనలో డబ్బు పంచడం తప్ప, ఉత్పత్తి లేదు.

ఒక్క పరిశ్రమ వచ్చింది లేదు. నిరుద్యోగులకు ఉద్యోగాల్లేవు. వ్యవసాయం పడుకుంది. భవన నిర్మాణరంగం కుదేలయింది. రియల్ ఎస్టేట్ రంగం కుప్పకూలింది. వ్యాపారాలకు గ్యారంటీ లేదు. వచ్చిందల్లా 5 వేల రూపాయల వాలంటీరు, మందు షాపులో ఉద్యోగాలు. కొన్ని సచివాలయ ఉద్యోగాలు మాత్రమే. అప్పటికి అదే ఎక్కువన్నది వైకాపేయుల ప్రచారం.

ఫలితంగా వారందరికీ ప్రత్యామ్యాయం హైదరాబాద్, బెంగళూరు, చెన్నై. ఇంకా అనేకం. ఇంకొందరు వలస పక్షులకు దుబాయ్, సింగపూర్, అమెరికా, కెనడా ఆశ్రయం ఇచ్చింది. ఎవరి స్థాయిలో వారికి ఉద్యోగాలు వచ్చాయి. ఈ వేదన-రోదనకు కులాలు లేవు. మతాలు లేవు. ప్రాంతాలు లేవు. అంతా జగన్ బాధితులే. ఆయన సృష్టించిన అంధ కారంలోని బిడ్డలే. ఉపాధి లేక ఉద్యోగాలు రాక చెల్లాచెదురయిన అనాథ ప్రేతలే.

అందుకే చంద్రబాబు సీఎం అయితే కొత్త పరిశ్రమలు వస్తాయని వారి ఆశ. కూలీలకు చేతినిండా పనిదొరుకుతుందని ఆశ. తమకు ఉద్యోగాలొస్తాయన్న నమ్మకం. ఎలాగైనా బతికేయచ్చన్న ధీమా. ఆ ధీమాతోనే.. జగన్ ఆ కసితోనే.. అన్ని లక్షల మంది ఆంధ్రాకు తరలివెళ్లి ఓటు కోసం పోటెత్తారు. వారిలో కమ్మోరి సంఖ్య తక్కువైతే, మిగిలిన కులాల వారే అధికం.

కావాలంటే తాజాగా జగన్ జపం చేసే టీవీ9లో, జగద్విఖ్యాత పాత్రికేయుడు రజనీకాంత్ చేసిన విశ్లేషణ చూడాల్సిందే. ఇతర రాష్ట్రాల నుంచి తరలివెళ్లిన వారిలో 98 శాతం టీడీపీకి ఓటు వేశార న్నది, ఆ చానెల్ బృందం చేసి తెలుసుకున్న పరిశోధనట. ఏపీకి అన్ని లక్షల మంది, ఓటు కోసం ఎందుకు వెళ్లారో ఇంకా అర్థం కాలేదా?

ఇక రాష్ట్రంలోని అగ్రకులాలన్నీ జగన్‌కు దాదాపు వ్యతిరేకంగానే ఓటేశాయి. విశాఖ, గుంటూరు, ప్రొద్దుటూరు, విజయవాడలో నివసించే ఉత్తరాది ఓటర్లు కూడా, బీజేపీ మీద ప్రేమతో కూటమి వైపు మొగ్గిన పరిస్థితి. చివరాఖరకు రెడ్లలో సింహభాగం, వారినే అనుసరించారంటే ఆశ్చరం కాదు. వాలంటీర్ల వ్యవస్థతో గ్రామాల్లో, రెడ్ల గౌరవాన్ని దెబ్బతీసిన ఏకైక సీఎంగా వారి పాలిట జగన్ అవతరించారు.

అలాగని రాయలసీమలో రెడ్లు, గంపగుత్తగా వైసీపీకి ఓటేసిన పరిస్థితి కనిపించలేదు. ప్రతి గ్రామంలోనూ ఉండే రెండు రెడ్డి వర్గాలలో, ఒక వర్గం వైసీపీ-మరో వర్గం టీడీపీ వైపు మోహరించడాన్ని విస్మరించకూడదు. నెల్లూరు-కర్నూలు-కడప జిల్లాల్లో రెండు పార్టీలోనే రెడ్లే నేతలు. ఆ లెక్కన వైసీపీకి కొద్దిగా మొగ్గు ఉండవచ్చేమో గానీ, రెడ్డి సామాజికవర్గం ఏకపక్షంగా వైసీపీ వైపు లేదన్నది సుస్పష్టం. ఆమాటకొస్తే రాజధాని ప్రాంతమైన మంగళ గిరి నియోజకవర్గంలో, రాజధానిని ముంచిన వైసీపీపై కసితో రెడ్లు టీడీపీ వైపు ఏకపక్షంగా నిలిచారు.

ఎస్సీ, ఎస్టీ,క్రైస్తవులు, ముస్లిం వైఖరి విచిత్రం. షర్మిల పీసీసీ చీఫ్‌గా వచ్చిన తర్వాత ఆ వర్గాల వైఖరి మారి పోయింది. బీజేపీతో జట్టు కట్టిన టీడీపీ-జనసేన, ఇప్పటి వరకూ ఆ పార్టీతో అంటకాగిన వైకాపాకు ఓటు వేయడం ఇష్టంలేని క్రైస్తవ-ముస్లిం వర్గాలు, విచిత్రంగా కాంగ్రెస్ వైపు చూసిన పరిస్థితి.

ఇందులో ఇంకో ట్విస్టు. జాతీయ ముస్లిం సంస్థల నేతలు స్వయంగా బాబును కలిసి, టీడీపీకి మాత్రమే మద్దతు ప్రక టించాయి. బీజేపీతో కలసినా ఏపీలో ముస్లింలు, టీడీపీ గొడుగు కింద భద్రంగా ఉంటాయని ప్రకటించడాన్ని విస్మరించకూడదు. అయితే కొంత శాతం పాతతరం ముస్లింలు, వైఎస్‌పై అభిమానంతో వైసీపీకీ ఓటు వేశార నడం కాదనలేని నిజం. ఇక బీసీలలో పాతతరం వారంతా కూటమికి జై కొడితే, కొత్త తరం ఓటర్లు వైసీపీవైపే మొగ్గినట్లు కనిపిపించింది.

ఇక మహిళలంతా వైసీపీ వైపు మొగ్గుచూపారని.. గ్రామాలు వైసీపీ వైపు నిలబడితే.. పట్టణ ప్రాంతాలు కూటమి వైపు మొగ్గారు కాబట్టి, వైసీపీకి వంద సీట్లు ఖాయమన్నది కొందరు 'మేతావుల' విశ్లేషణ. ఇది ఒక రెండు, మూడునెలల ముందువరకయితే నిజం. కానీ ఆ తర్వాత మారిన కథను, ఈ మేతావులు కావాలనే పక్కనపెట్టినట్లున్నారు. తమకు వంద రూపాయలిచ్చి, తమనుంచి వెయ్యి రూపాయలు దోపిడీ చేస్తున్నారని మహిళలు గ్రహించిన వాస్తవాన్ని జగన్మాయ మేతావులు పట్టించుకోలేదు.

మహిళలకు కూటమి ఇచ్చిన మూడు గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం, తల్లికివందనం హామీల తాకిడి, పోలింగ్‌బూత్‌ల దగ్గర కనిపించింది. అధ్వానంగా మారిన రోడ్లు- చెత్తపన్నులను, గ్రామీణ ప్రజలు పోలింగు రోజు కూడా ఎలా స్వాగతించారన్నది మేతావులు చెబితే బాగుండేది.

ఇక ఎన్నికల ముందు జగన్ భస్మాసురహస్తంలా.. తనకు తాను తెచ్చుకున్న ల్యాండ్ టైటిలింగ్ యాక్టు, పట్టాదారుపాసు పుస్తకాలపై జగన్ ఫొటో తాలూకు ఆగ్రహం-అసంతృప్తి బాంబు.. ఎక్కువగా పేలింది గ్రామీణ ప్రాంతాల్లోనేనన్నది విస్మరించకూడదు. కోడ్‌కు ముందే ఈ అంశంపై కూసిన కూటమి, ఎన్నికల ప్రచారంలో దానినే బ్రహ్మాస్త్రంగా సంధించింది.

జగన్‌కు ఓటేస్తే తమ భూములు స్వాధీనం చేసుకుని, వాటిని తాకట్టు పెట్టి అప్పులు తెస్తారన్న భావన కల్పిం చడంలో, కూటమి యమా సక్సెస్ అయింది. ఆ విషయాన్ని టీవీ 9 తాజా విశ్లేషణలో, రజనీకాంత్ అనే ప్రపంచ ప్రఖ్యాత పాత్రికేయుడే అంగీకరించడాన్ని విస్మరించకూడదు. ఈ రెండు అంశాలే రాత్రి వరకూ ఓటర్లను పోలింగ్ బూత్‌ల వద్ద నిలబడేలా చేశాయి.

గత ఎన్నికల్లో జగన్‌కు జైకొట్టి, రెండుచేతులతో ఓట్లు గుద్దిన ఉద్యోగులు- పెన్షనర్లు.. ఈసారి అంతకుమించిన కసితో, కూటమికి గుద్దేశారన్నది వారి మాటలే స్పష్టం చేశాయి. రాష్ట్రంలోని 30 లక్షల మంది ఉద్యోగ-పెన్షనర్ల కుటుంబాలు.. తమను వేధించి, నెల జీతం-నెల పెన్షన్ ఎప్పుడు వస్తుందో తెలియకుండా చేసిన జగన్ సర్కారుపై, ఓటుతో పోటెత్తాయి. అయితే ఉద్యోగులంతా వైసీపీ వైపే ఉన్నారంటూ, 'ఈనాడు' పత్రిక పేరుతో, ఎంగిలి అక్షరాలు పేర్చిన అధికార పార్టీ శునకానందులను చూసి, జాలిపడటం వినా మరేం చేయలేం.

పోలింగ్ సునామీ తర్వాత చూస్తే.. టీడీపీకి 100 నుంచి 125 వరకూ వచ్చే అవకాశం ఉందని ఒక లెక్కయితే.. వైసీపీకి 25 నుంచి 40 మధ్యలో అసెంబ్లీ సీట్లుబీ 3 నుంచి 6 ఎంపీ సీట్లు రావచ్చన్నది ఇంకో లెక్క. అసలు ఇంకా చెప్పాలంటే.. 20 నుంచి 25 వరకూ వచ్చేలా దేవుడు స్క్రిప్టు రాశారంటున్నారు.

ఇక జనసేనకు 15 నుంచి 18 అసెంబ్లీ, ఒక ఎంపీ స్థానంబీ బీజేపీకి 4 నుంచి 6 అసెంబ్లీ, 2 నుంచి 3 ఎంపీ సీట్లు రావచ్చన్నది ఒక అంచనా.

షర్మిల గెలుపుతో ఈసారి, కాంగ్రెస్ ఖాతా తెరుస్తుం దన్నది ఇంకో నమ్మలేని అంచనా. గుర్రం ఎగిరితే ఆ పార్టీకి ఒక అసెంబ్లీ సీటు కూడా రావచ్చంటున్నారు. బీజేపీ ఉన్న కూటమి-బీజేపీతో మొన్నటి వరకూ అంటకాగిన వైసీపీకి ఓట్లు వేయడం ఇష్టం లేని క్రైస్తవులు-దళితులు కాంగ్రెస్ వైపు మొగ్గుచూపారంటున్నారు. నిజంగా అదే జరిగితే వైసీపీ బాక్సు బద్దలయినట్లే! చివరాఖరలో చెప్పొచ్చేదేమిటంటే.. ఇవి అహంకారానికి-ఆత్మాభిమానానికి మధ్య జరిగిన ఎన్నికలు. దట్సాల్!

## వారణాసిలో మోదీ నామినేషన్ దాఖలు

(మొదటిపేజీ తరువాయి..)

బోట్‌లో విహరించారు. సోమవారం రాత్రి ప్రధాని మోదీ, కాశీ విశ్వేశ్వరుడి దర్శనం చేసుకున్నారు.

### కాశీతో నాకు విడదీయరాని బంధం

ఈ రోజు నామినేషన్ వేయనున్న నేపథ్యంలో కాశీతో ఉన్న అనుబంధం గురించి మోదీ ట్విటర్ లో ఓ స్పెషల్ వీడియోను షేర్ చేశారు. తనకు కాశీతో విడదీయరాని. ఎంతో అద్భుతమైన బంధం ఉందని, అది మాటల్లో చెప్పలేనిదని ట్వీట్ చేశారు..

## గవర్నరుకు చంద్రబాబు లేఖ

(మొదటిపేజీ తరువాయి..)

రాశారు. సీఎం జగన్ ప్రభుత్వం చివరి నిముషంలో లబ్ధిదారులకు జమ చేయా ల్సిన నిధులను సొంత కాంట్రాక్టర్లకు నిబంధనలకు విరుద్ధంగా బిల్లులు విడుదల చేసేం దుకు సిద్ధమైందని, దీనిని తక్షణమే నిలుపుదల చేయాలని కోరారు. కొద్దిరోజుల క్రితం ఎన్నికల కోడ్‌కు నెలల ముందు డీబీటీ పథకాలకు ముఖ్యమంత్రి అధికారికంగా బటన్ నొక్కినా గడువులోపు లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదు. ఎందుకు జమకాలేదో చెప్పాలని కూడా కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. అప్పులపైనే ఆధారపడి రోజువారీ రాష్ట్ర ప్రభుత్వం నడుస్తోందన్న విషయం మీకు తెలిసిందే. ప్రభుత్వ నిర్వహణ కోసం భారత రిజర్వ్ బ్యాంకు, బ్యాంకుల నుంచి తరచూ ఓవర్ డ్రాఫ్ట్‌కు వెళ్లింది. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు, పీఎఫ్, మెడికల్ రీయింబర్స్‌మెంట్ వంటి వాటిని కూడా చెల్లించకుండా ప్రభుత్వం బకాయిలు పెట్టింది. ఆరోగ్య శ్రీకి చెల్లించాల్సిన బకాయిలు చెల్లించకపోవడంతో సేవలు నిలిపేస్తామని ఆసుపత్రి యాజమాన్యాలు చెబు తున్నాయి. ఫైనాన్స్ కమిషన్ ద్వారా పంచాయతీరాజ్‌కు చెందాల్సిన నిధులను సైతం ప్రభుత్వం దారి మళ్లించింది. రుణాల కింద రూ.4 వేల కోట్లు, బాండ్ల ద్వారా రూ.7000 కోట్లు ప్రభుత్వం సమీకరించింది. వాటిని ప్రభుత్వం ఉద్యోగులకు, పంచాయతీలకు, ఆరోగ్య శ్రీ కింద ఆసుపత్రులకు చెల్లించకుండా అనుకూల కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిం చేందుకు ప్రయత్నం చేస్తోంది. రాజకీయ స్వార్థం కోసం చేసే ఇటువంటి పనులతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉంది. ప్రభుత్వ కుటిల యత్నాలను వెంటనే అరికట్టేందుకు సీఎం జగన్ బినామీ కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకుండా ప్రభు త్వానికి ఆదేశాలు ఇవ్వాలని కోరారు. లబ్ధిదారులకు మేలు చేసే డీబీటీ పథకాలకు నిధు లు చెల్లించేలా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించాలని విన్నవించారు. గవర్నర్‌కు రాసిన లేఖను కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ ఆర్థిక ముఖ్య కార్యదర్శికి కూడా జత చేశారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 15, మే 2024

## వేల కోట్లు అప్పు తెచ్చి జగన్ రెడ్డి
# బినామీ కాంట్రాక్టర్లకు దోచిపెట్టే కుట్ర

- రావాల్సిన ఆరోగ్యశ్రీ బిల్లులు రాక కొన్ని ప్రైవేటు ఆసుపత్రుల్లో ఆరోగ్య శ్రీ సేవలను నిలిపేశారు
- రిటైడ్ ఉద్యోగులకు, పోలీసులకు, పంచాయితీ రాజ్ ఛాంబర్‌కు చెల్లించాల్సిన బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి
- ఏమి తొందరని హుటాహుటిన వేల కోట్లు అప్పు తెచ్చి కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాలనుకుంటున్నారు?
- ఈ రాజకీయ ఆర్థిక కుట్రలో భాగస్తులైన సీఎస్ జవహర్ రెడ్డిని, ఫైనాన్స్ సెక్రటరీ సత్యనారాయణలపై ఎన్నికల కమిషన్ తక్షణమే చర్యలు తీసుకోవాలి

విజయవాడ,మహానాడు:

సెక్యూరిటీ బాండ్ల వేలం ద్వారా ఆర్‌బిఐ నుంచి రూ.4 వేల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం అప్పు తీసుకురావడం, ఆ డబ్బును జగన్ రెడ్డి తన బినామీ కాంట్రాక్టర్లకు దోచిపెట్టేందుకు కుట్ర పన్నుతున్నారని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య మండిపడ్డారు. ఇంతటి రాజకీయ ఆర్థిక కుట్రలో భాగ్యులైన సీఎస్ జవహర్ రెడ్డి, ఫైనాన్స్ సెక్రటరీ సత్యనారాయణలపై తక్షణమే చర్యలు తీసుకోండని ఎన్నికల ప్రధానాధికారి ముకేష్ కుమార్ మీనాకు వర్ల రామయ్య ఫిర్యాదు చేశారు.

అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ..."ఏపిఎండీసీ ద్వారా వచ్చిన రూ.7 వేల కోట్లు, ఇప్పుడు కొత్తగా తీసుకున్న రూ.4 వేల కోట్లు జగన్ రెడ్డి తన సొంత, బినామీ కాంట్రాక్టర్లకు దోచిపెట్టాలనే దుర్మార్గపు ఆలోచనలో జగన్ రెడ్డి ప్రభుత్వముంది. సీఎస్ జవహర్ రెడ్డి , ఫైనాన్స్ సెక్రటరీ సత్యనారాయణలు ఇద్దరూ కుమ్మక్కై రాజకీయ ఆర్థిక కుట్రకు పాల్పడుతున్నారు. ఇది ఆర్థిక నేరం. ప్రైవేటు ఆసుపత్రులకు రావాల్సిన ఆరోగ్య శ్రీ బిల్లులు చెల్లించలేదు. రిటైడ్ ఉద్యోగులకు రావాల్సిన జిపిఎఫ్, రిటైడ్ బెనిఫిట్స్ ఇవ్వలేదు.

ఫీ రీఎంబర్స్‌మెంట్ ఇవ్వలేదు. పంచాయితీ రాజ్ ఛాంబర్‌కు రావల్సిన సుమారు రూ.8 కోట్లు ఇంతవరకు ఇవ్వలేదు. మెడికల్ రీఎంబర్స్‌మెంట్ బిల్లులు చెల్లించలేదు.

పోలీసులకు రావాల్సిన బకాయిలు ఇవ్వకుండా చాలా ఇబ్బందులు పెడుతున్నారు. ఏమి తొందర వచ్చిందని కాంట్రాక్టర్లకు బిల్లులు ఇప్పుడు చెల్లిస్తున్నారు?

పద్ధతి ప్రకారం కాకుండా సొంత కాంట్రాక్టర్లను ఏరికోరి వారికే బిల్లులు చెల్లిస్తున్నారు. ఈ రాజకీయ ఆర్థిక కుట్రలో భాగస్తులైన సీఎస్ జవహర్ రెడ్డి, ఫైనాన్స్ సెక్రటరీ సత్య నారాయణలపై ఎన్నికల కమిషన్ తక్షణమే చర్యలు తీసు కోవాలి. ఈ విషయంపై గవర్నర్‌కి మా అధినేత చంద్రబాబు లేఖ రాశారు. రేపు గవర్నర్‌ను కలిసి జగన్ రెడ్డి ప్రభుత్వం పన్నుతున్న కుట్రపై ఫిర్యాదు చేస్తాం" అని తెలిపారు

ఎన్నికల కమిషన్‌ను కలిసిన వారిలో మాజీ మంత్రి నన్నపనేని రాజకుమారి, గుంటూరు మిర్చి యార్డ్ మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు, తెదేపా ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండూరి అఖిల్ తదితరులు ఉన్నారు.

# తెలంగాణలో మూడు రోజుల పాటు వర్షాలు

- ఎల్లో అలెర్ట్ జారీ

హైదరాబాద్, మహానాడు:

తెలంగాణలోని కొన్ని జిల్లాలలో రాగల మూడు రోజులలో తేలికపాటు నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. మంగళ, బుధవారాలు కొన్ని జిల్లాల్లో గంటకు 30 కిలో మీటర్ల నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని... ఉరుములు, మెరుపులతో వర్షం కురువవచ్చునని తెలిపింది.

గురువారం ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40 కిలో మీటర్ల నుంచి 50 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది.

బుధవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసే అవకాశముందని పేర్కొంది.

గురువారం ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలతో పాటు నిజామాబాద్‌లో వర్షాలు కురువవచ్చునని పేర్కొంది. సిద్దిపేట, మేడ్చల్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది.

శుక్రవారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో, శనివారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, నాగర్ కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని తెలిపింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

## తొలి 6G డివైజ్‌ను
# ఆవిష్కరించిన జపాన్

ప్రపంచంలోనే తొలి 6G డివైజ్‌ను జపాన్ ఆవిష్కరించింది.. 5G ఇంటర్నెట్‌తో పోలిస్తే ఈ డివైజ్ 20 రెట్లు అత్యధిక వేగాన్ని కలిగి ఉంటుందని తెలిపింది. జపాన్ లోని వివిధ టెలికం కంపెనీలు కలిసి దీనిని తయారు చేశాయి. ఇది 300 అడుగుల ప్రాంతాన్ని కవర్ చేసేలా 6G సేవల్ని అందిస్తుంది. ఈ డివైజ్ స్మార్ట్ ఫోన్ కాదని, ఒక ప్రత్యేకమైన పరికరమని టెలికం వర్గాలు పేర్కొన్నాయి.

# జగన్మోహన్ రెడ్డికి అంతిమ తీర్పు

- ఐదేళ్లుగా ప్రజల హక్కులను హరించారు
- ఈ ఎన్నిక జగన్మోహన్ రెడ్డికి చెంపపెట్టు
- జగన్ రెడ్డి తమ అంతేవాసులను పెట్టుకుని రాష్ట్ర ఖజానాను దోచుకున్నారు
- అవినీతికి వ్యతిరేకంగా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకున్నారు.
- ప్రజా ఉద్యమంలో ఎన్డీయే కూటమి గెలవబోతుంది
- మాజీ మంత్రి గోరంట్ల బుచ్చయ్య చౌదరి

మంగళగిరి,మహానాడు:

ఏపీలో అరాచక, ఆటవిక ప్రభుత్వానికి వ్యతిరేకంగా కోట్లాది ప్రజలు తరలివచ్చి తమ తీర్పును వెలువరించారు. 5 ఏళ్లు భరించి, ఓపిక నశించిన, ఈ రాష్ట్రం బాగుపడాలంటే జగన్మోహన్ రెడ్డిని సాగనంపడమే మార్గం అని భావించిన ప్రజలు ఉదయం 5 నుండి అర్ధరాత్రి వరకు క్యూలో నిలబడి ఓట్లు వేయడం వెనుక ప్రజలు కోరుకుంటున్న మార్పు స్పష్టమవుతుంది.

5ఏళ్లలో ప్రతి రంగాన్ని కూల్చారు, ప్రతి వర్గాన్ని అధోగతిపాలు చేశారు, రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరిగా చేశారు. జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనకు అంతం లేకుండా పోయింది. పోలీసు రాజ్యం నడిపారు, నియంతృత్వపోకడతో ప్రభుత్వాన్ని నడిపారు, ప్రజల హక్కులను హరించారు, ప్రజా ఉద్యమాలను అణిచివేశారు, ఉద్యోగులు, దళితవర్గాలు, బలహీన వర్గాలను అణగదొక్కారు. వైసీపీ సామ్రాజ్యంలో ఇష్టారీతిన చేసుకోవచ్చు అనే ఉద్దేశంతో నియంత పోకడ పోయిన ఈ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పడానికి ప్రజలు అన్ని ప్రాంతాల నుండి ఒక ఉద్యమంలా పోరుబాట పట్టినట్లు ఓటు బాట పట్టారు.

ఈ ఉద్యమంలో ఎన్డీయే కూటమి గెలవబోతుంది..ఈ ఎన్నిక జగన్మోహన్ రెడ్డికి చెంపపెట్టులా ముందుకు సాగింది. దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా, అవినీతికి వ్యతిరేకంగా పోరాట పంథాలో ప్రజలు ఓటు హక్కును వినియోగించు కున్నారు. న్యాయపరమైన హక్కులను వైసీపీ హరించింది. న్యాయ వ్యవస్థ, రాజ్యాంగంపై నమ్మకం లేకుండా చేశారు. రాష్ట్రాన్ని వైసీపీ జాగీరులా మార్చారు.. తమ అంతేవాసులను పెట్టుకుని రాష్ట్ర ఖజానాను దోచుకున్నారు.

ఎక్సైజ్, మైనింగ్ డిపార్ట్మెంట్లలో రికార్డులను నేడు మాయం చేయడం, మార్చడం వంటి చర్యలకు వైసీపీ పాల్పడుతోంది. తాము చేసిన మోసాలను కప్పిపుచ్చుకునేందుకు వైసీపీ నాయకులు ప్రయత్నిస్తున్నారు. రాష్ట్రం కొంతమంది జాగీరులా ఉండకూడదనే ఉద్దేశంతో ప్రజలు మార్పును కోరుకుంటున్నట్లు నిన్న జరిగిన పోలింగ్ విధానం తెలియజేసింది. జగన్మోహన్ రెడ్డికి అంతిమ తీర్పును ఇచ్చారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కును 80శాతం పైబడి వినియోగించుకోవడం శు భపరిణామం.

జూన్ 4న వచ్చే ఎన్నికల ఫలితాలు అద్భుతంగా ఉండ బోతున్నాయి. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి కోలుకోలేని చావు దెబ్బ తగలబోతుంది. హత్యా రాజకీయాలను ప్రోత్సహించడం, దాన్ని సమర్థించడం, గోబెల్స్ ప్రచారం చేయడం, సోషల్ మీడియాలో ప్రశ్నించిన వారిని తిట్టించడం చేసే జగన్మోహన్ రెడ్డికి 2024 ఎన్నికలు శాపంగా మారబోతున్నాయి. 2019లో 151సీట్లు ప్రజలు ఇస్తే ముఖ్యమంత్రి చేతకానితనం వల్ల రాష్ట్రం నాశనమైంది. రూ.13లక్షల కోట్ల అప్పులు తెచ్చి రాష్ట్రంలో అభివృద్ధి లేకుండా చేశారు.

రాష్ట్ర ప్రజల నెత్తిన తలసరి రూ.10లక్షల అప్పు మోపారు.

జగన్మోహన్ రెడ్డి రంగులు, పేర్ల పిచ్చి వల్ల ప్రభుత్వ పథకాలను అడ్డు పెట్టుకుని పిల్లలు అడుకునే ఆట వస్తువులపై, పిల్లలు వేసుకునే లంగోటాలపై, కోడిగుడ్లపై కూడా బొమ్మలు వేసుకునే దరిద్రపు ఆలోచన ఏ ముఖ్యమంత్రికీ రాకూడదని మేం కోరుకుంటున్నాం. అనేక చోట్ల వైసీపీ రాక్షస క్రీడకు పాల్పడింది..పల్నాడు, రాయలసీమ వాళ్ల జాగీరులా భావించి హింసకు పాల్పడ్డారు. ఈవీఎంలు ఎత్తుకుపోయేందుకు ప్రయత్నించారు.

కొంత మంది అధికారులు సరైన చర్యలు తీసుకోకపోవడం వల్ల ఈ విధమైన ఘటనలు జరిగాయి. ప్రజలు మార్పు కోరుకుంటున్నారు..అందుకే ఈ స్థాయిలో పోలింగ్ జరిగింది. టీడీపీ,జనసేన, బీజేపీ కూటమి విజయం తధ్యం. చంద్రబాబు నిర్విరామ కృషికి ఈ విజయం నిదర్శనంగా నిలవబోతుంది. అగ్నికి, వాయువు తోడైనట్లు పవన్ కళ్యాణ్ సహకారం మరువలేనిది. వీళ్ల కలయికతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, మోడీ ఏపీకి సహకరిస్తారనే ఉద్దేశంతో పోలింగ్ ఈ స్థాయిలో జరిగింది. ప్రజాస్వామ్య మనుగడకు ఈ ఎన్నికలు కొలమానంగా నిలవబోతున్నాయి.

ఏపీ భవిష్యత్తు, తెలుగుజాతి ఔన్నత్యాన్ని కాపాడుకునేం దుకు ప్రజలు ఇచ్చిన ఈ మ్యాండెట్ చిరకాలం గుర్తుండ బోతుంది..విజయం తధ్యం. వైసీపీ సీనియర్ నాయకులకు డిపాజిట్లు గల్లంతై, అడ్రస్ గల్లంతయ్యే పరిస్థితి రాబోతుంది. ఎవరైతే బూతు పంచాంగం చెప్పారో, అరాచకానికి పాల్పడ్డారో, దమనకాండకు దోహదపడ్డారో వారంతా చిత్తు చిత్తుగా ఓడి ఇంటికి వెళ్లబోతున్నారు. ప్రజాస్వామ్యాన్ని బ్రతికించేందుకు ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఇతర దేశాలు, రాష్ట్రాలు, జిల్లాల నుండి తరలి వచ్చారు.

ఎన్నో కష్టాలు ఎదురైనా ఓటు హక్కును వినియోగించు కునేందుకు ముందుకొచ్చిన ప్రతి ఒక్కరికీ నా ధన్యవాదాలు. రానున్న ఎన్నికల ఫలితాల సమయంలోనూ అధికారులు భారీ బందోబస్తు పెట్టి సహకరించాలని కోరుతున్నాను. అధికారులు ప్రజల హక్కులను హరించకుండా కాపాడాల్సిన అవసరం ఉంది.

ఎవరికీ వత్తాసు పలకకుండా పారదర్శకంగా వ్యవహ రించాలి. ప్రజా తిరుగుబాటు వైసీపీకి గుణపాఠం కాబోతుంది. ఎన్డీయే కూటమి విజయం సాధించబోతుంది. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందబోతుంది.

# చివరి ఆయకట్టుకు నీరు అందటం లేదు

- యుద్ధ ప్రాతిపదికన కాలువలకు మరమ్మతులు చేపట్టాలి
- లాకులకు మరమ్మతులు ఈ వేసవి ముగిసేలోగా పూర్తి చేయాలి
- జనసేన అధినేత పవన్ కళ్యాణ్

మంగళగిరి,మహానాడు:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాలువల నిర్వహణ పనులపై గత అయిదేళ్లుగా దృష్టిపెట్టలేదు. సాగు నీటి అవసరాలు తీర్చే కాలు వలు, వాటికి సంబంధించిన డిస్ట్రిబ్యూటరీ వ్యవస్థలకు అవసర మైన నిర్వహణ, మరమ్మతులు వేసవి సమయంలో చేపట్టాలి. రాష్ట్రంలో ఎన్నికల హడావిడి ముగిసిన తరుణంలో– మధ్యంతర ప్రభుత్వం ఈ అంశంపై జల వనరుల శాఖతో సమీక్షించాలి.

ప్రభుత్వ అధికారులు కాలువలకు సంబంధించిన నిర్వహణ పనులపై దృష్టి సారించాలి. రాష్ట్రంలో ఏ పంట కాలువ చూసినా పూడిక చేరిపోయి, తుప్పలు, తూటి కాడలు పెరిగిపోయి ఉన్నాయి. కాలువలకు నీరు వదిలినా ప్రవాహం ముందుకు వెళ్ళే పరిస్థితి లేదు. చివరి ఆయకట్టుకు నీరు అందటం లేదు. గత

యేడాది పశ్చిమ కృష్ణా డెల్టాలో పంటలు ఎండిపోవడానికి కాలు వల నిర్వహణ సరిగా లేకపోవడం కూడా ఓ కారణమయింది.

రాష్ట్రంలో ఎక్కడికి వెళ్ళినా రైతాంగం నుంచి ఈ సమస్యపైనే ఎక్కువ విజ్ఞాపనలు వచ్చాయి. జలవనరుల శాఖ యుద్ధ ప్రాతిపదికన కాలువలకీ, లాకులకు మరమ్మతులు ఈ వేసవి ముగిసేలోగా పూర్తి చేయాలి. రుతు పవనాలు ప్రవేశించేలోగా పనులు పూర్తయితేనే రైతాంగానికి మేలు జరుగుతుంది.

# మనవాళ్ళు వట్టి వెధవాయలోయ్!

బట్టల షాప్ ప్రారంభానికి సినీనటి...జనాలను అదుపు చేయలేకపోయిన పోలీసులు...ట్రాఫిక్ జామ్.

విదేశీ ఐకియా / లులు షాప్స్ ప్రారంభం...జనాలను అదుపు చేయలేక పోయిన సెక్యూరిటీ సిబ్బంది... తొక్కిసలాట.

సినిమా హాల్స్, షాపింగ్ మాల్స్ ఎక్కడ చూసినా జన సంద్రమే!

కోటి దీపాల ఆరాధన కార్యక్రమం.... లక్ష మందికి పైగా వారం రోజులు సమయం కేటాయించి తప్పకుండా హాజరు.

పెద్దాయనకు ఉత్సవాలు....లక్షలాది మంది వారం పది రోజులు క్రమం తప్పకుండా హాజరు, గంటల సమయం కేటాయింపు.

పుష్కరాలు వచ్చాయి.... దూరాన్ని సైతం లెక్క చేయకుండా కోట్లాదిమంది హాజరు. కొన్ని సందర్భాల్లో తొక్కిసలాట, మరణాలు. కొత్త బాబా వచ్చాడు... వాడెవడో తెలియకుండానే వేలం వెర్రిగా హాజరు, అతనికి పాద పూజలు... కోరిన కానుకలు సమర్పణ.

సారాయి షాపులు...బార్ షాపుల వద్ద... రాత్రి పగలు ఎప్పుడు చూసినా జనాలే!. డబ్బు, ఆరోగ్యం, సమయం వృధా.

కానీ... మన బ్రతుకులను తీర్చిదిద్దే ఓటు వేయటానికి మాత్రం... అర్ధగంట సమయం హైదరాబాదీలకు లేదు. ఎప్పుడూ 40 – 45 శాతానికి మించి ఓటు వేయరు. ఈసారి ఏకంగా 40 శాతానికి లోపే ఆగిపోయారు.

మరో విశేషం ఏమిటంటే.... అర్ధగంట కంటే తక్కువ సమయం పట్టే ఓటు వేయటానికి వేతనంతో కూడిన సెలవు కావాలి. ప్రభుత్వం అందించే అన్ని ఉచిత పథకాలు కావాలి.

మా హైదరాబాదీలకు మరో విశేషం కూడా ఉంది... అదే... ప్రభుత్వాలను దుమ్మెత్తి పోయడం. ప్రభుత్వాలు ఎలా పని చేయాలో, ఏ పనులు చేయాలో... ఏ పనులు చేయకూడదో... మంచం మీద తడిగుడ్డ వేసుకుని పడుకొని, సామాజిక మాధ్యమం ద్వారా నీతులు చెపుతూ ఉంటారు.

అందుకే... 'కన్యా శుల్కం' లో గిరీశం అంటాడు ' మనవాళు ళ వట్టి వెధవాయలోయ్! అని. ఆయన ఎప్పుడో దశాబ్దాల క్రితం చెప్పిన ఈ మాట మా హైదరాబాదీలకు ఇప్పటికీ వర్తిస్తుంది.

**- మాదివాడ రామబ్రహ్మం**
**సామాజిక కార్యకర్త**

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
4
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 15, మే 2024

## మేఘాలయలో భూకంపం

- రిక్టర్‌స్కేల్‌పై భూకంప తీవ్రత 3.1
- ఎక్స్‌లో పోస్టు

మేఘాలయలో మంగళవారం భూకంపం సంభవించింది. రిక్టర్‌స్కేల్‌పై భూకంప తీవ్రత 3.1గా నమోదైందని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ (ఎన్‌సిఎస్) వెల్లడించింది. వెడల్పు : 25.17, పొడవు: 92.13, 25 కిలోమీటర్ల లోతులో భూప్రకంపనలు సంభవించినట్లు ఎన్‌సిఎస్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేసింది.

## పులివర్తి నానిపై వైసీపీ మూకలు చేసిన
# దాడిని ఖండిస్తున్నాం...

- శాంతిభద్రతలకు విఘాతం కల్గించిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మోహిత్ రెడ్డిలను వెంటనే అరెస్ట్ చేయాలి
- తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య

మంగళగిరి,మహానాడు:
నిన్న పోలింగ్ బూత్‌ల వద్ద జనసునామీని చూసిన జగన్ రెడ్డి ప్రజావ్యతిరేకతను సహించలేకపోతున్నారు. తమ హింసా సంస్కృతి అస్త్రాన్ని ప్రయోగించారు. ఓడిపోతున్నామన్న భయంతోనే వీధి కుక్కల స్వైర విహారం వలె, వైసీపీ మూకలు బయటి వచ్చి దాడులు చేస్తున్నారు. చంద్రగిరి తెలుగుదేశం అభ్యర్థి పులివర్తి నానిపై వైసీపీ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం.

ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, అతని కుమారుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డిలపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి. చంద్రగిరిలో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాలి. శాంతి భద్రతలకు విఘాంతం కలిగించడం, తెదేపా అభ్యర్థి పులివర్తి నానిపై హత్యాయత్నం చేసినందుకు గాను హత్యా యత్నం కేసు, పబ్లిక్

సర్వెంట్ (గన్‌మ్యాన్) తన విధులను నిర్వర్తించకుండా నిరోధించినందుకు గాను భారత ఆయుధ చట్టం, ఆర్‌పి చట్టం కింద కేసు నమోదు చేయాలని తిరుపతి ఎస్పీకి SMS ద్వారా కోరాను. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని, మోహిత్ రెడ్డిలను తక్షణమే అరెస్ట్ చేసి శాంతిభద్ర తలను కాపాడాలని కోరడం జరిగింది.

# కెనడాలో ఘనంగా పదేళ్ల తెలంగాణ ఉత్సవాలు

- ఒక్క చోట చేరి సంబూరాలు చేసుకున్న తెలంగాణ ప్రవాసులు.
- అభినందనల సందేశం పంపిన సీఎం రేవంత్ రెడ్డి, ఇతర ప్రముఖులు

హైదరాబాద్, మహానాడు:
కెనడా ప్రముఖ నగరం టోరంటోలో తెలంగాణ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ యేడాది జూన్‌తో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రానికి పదేళ్లు నిండుతున్న సందర్భంగా కెనడాలో స్థిరపడిన ప్రవాసులు తెలంగాణ నైట్ పేరుతో ఉత్సవాలను నిర్వహించారు. టోరంటో, మిసిసాగ ఈ వేడుకలకు వేదిక అయింది.

తెలంగాణ డెవలప్ మెంట్ ఫోరమ్ (టీడీఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు వందలాది మంది తెలంగాణ వాసులు కుటుంబాలతో సహా హాజరయ్యారు. అందరూ ఒక్క చోట చేరి తెలంగాణ ఆట, పాటలతో సందడి చేశారు. మూడు గంటలకు పైగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి, ఆద్యంతం ఉత్సాహంగా గడిపారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, బీజేపీ సీనియర్ నేత ఈటెల రాజేందర్, ప్రొఫెసర్ కోదండ రామ్, ప్రముఖ కవి రచయిత అందెశ్రీ, ఇతర ప్రముఖులు టీడీఎఫ్ చొరవకు అభినందనల సందేశాలు పంపారు.

ప్రొఫెసర్ జయ శంకర్ స్ఫూర్తి, మార్గదర్శకత్వంలో 2005 లో తెలంగాణ డెవలప్ మెంట్ ఫోరమ్ ఏర్పాటు చేశామని, ఉద్యమకాలంలో సొంత రాష్ట్రం కోసం ఎంత ఆరాట పడ్డామో, సాధించుకున్న తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం వైపు పయనించేలా తమ వంతు పాత్ర ఇప్పటికీ తెలంగాణ ఎన్నారైలు పోషిస్తున్నారని టీడీఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేందర్ రెడ్డి పెద్ది తెలిపారు.

తెలంగాణ ఎన్.ఆర్.ఐ లు అంటే బతికేందుకు బయటి దేశం పోయినోళ్లు కాదు, రాష్ట్ర సాధనతో పాటు, నిర్మాణంలోనూ పాటు పడుతున్నామనే ఆదర్శంతో టీడీఎఫ్ పనిచేస్తుందని అధ్యక్షుడు జితేందర్ రెడ్డి గార్లపాటి అన్నారు. తెలంగాణ అస్థిత్వానికి కృషి చేసిన కవులు, కళాకారులను స్మరించి గౌరవిస్తూ, సన్మానించుకోవటం, అమరుల కుటుంబాలను తోచినంతలో ఆదుకోవటం తెలంగాణ డెవలప్ మెంట్ ద్వారా చేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.

ఇక కెనడాలో స్థిరపడాలని వచ్చే వృత్తి నిపుణులను అవసరమైన సలహాలు, సూచనలతో పాటు యేటా కెనడాకు వస్తున్న తెలుగు విద్యార్థులకు అండగా టీడీఎఫ్ నిలుస్తోంది. నిత్య జీవిత ఒత్తిడులను జయించేందుకు ఆటపాటలే మార్గం అని భావించి స్పోర్ట్స్ క్లబ్ ను ఏర్పాటు చేసి క్రికెట్ తో సహా వివిధ రకాల టోర్నమెంట్ ల నిర్వహణ కూడా డెవలప్ మెంట్ ఫోరం చేస్తోంది.

తెలంగాణకు భౌతికంగా దూరంగా ఉంటున్నా, పుట్టిన ప్రాంతంలో ఉన్న సంప్రదాయాలు, ఆచారాలు, పండగలకు దూరం కాకుండా టీడీఎఫ్ గొడుగు కింద కెనడాలో అస్థిత్వాన్ని కాపాడుకుంటున్నామని, తంగేడు సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ప్రతి యేటా బతుకమ్మ ఉత్సవాలతో పాటు, వివిధ సందర్భాల్లో కమ్యూనిటీ ఈవెంట్ లను నిర్వహిస్తూ అందరం కలుస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.

కెనడాలో పుట్టి పెరిగిన పిల్లలకు వారి మూలమైన తెలంగాణ పేగు బంధం కొనసాగేలా చూసుకుంటున్నామని తెలంగాణ నైట్ నిర్వాహకులు అన్నారు. టీడీఎఫ్ వ్యవస్థాపక సభ్యుడైనటువంటి కీర్తిశేషులు గంటారెడ్డి మాణిక్ రెడ్డి పేరు మీద ఏర్పాటుచేసిన విశేష సమాజసేవ పురస్కారాన్ని పవన్ కుమార్ రెడ్డి కొండం దంపతులకు నిర్వాహకులు అందించారు.

ఈ కార్యక్రమంలో విశేష అతిథిగా అమెరికా నుంచి వాణి గడ్డం, భారత దేశం నుంచి సీనియర్ జర్నలిస్ట్ శ్రీకాంత్ బందు హాజరయ్యారు. కార్యక్రమంలో బోర్డు ఆఫ్ ట్రస్టీస్ చైర్మన్ నెరవెట్ల శ్రీకాంత్ రెడ్డి, వైస్ చైర్మన్ ప్రమోద్ కుమార్ ధర్మపురి,

టీడీఎఫ్ కార్యనిర్వాహక కమిటీ సభ్యులు హాజరయ్యారు. ప్రోగ్రామ్ విజయవంతం అయ్యేందుకు సహకరించిన వాలంటీర్లకు నిర్వాహకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# ఆనాడు అల్లూరి.. ఈనాడు కనుమూరి!

ఆనాడు అల్లూరి!
ఈనాడు కనుమూరి..!
ఆగర్భ శ్రీమంతుడు!
రఘురాముడు!
సాహిత్య పిపాసి!
అవగాహన ఉన్న వివేకి!
ప్రజావ్యతిరేక ప్రభుత్వ నిర్ణయాలను తూర్పారబట్టే హాలికుడు!

నిర్భంధం..నిరంకుశం..హింస..తట్టుకుని నిలిచిన పోరాట యోధుడు!
పల్లె గడపకు చేరిన ఆయన గొంతు!
ప్రత్యర్థులకు గుండె గుభేలు!

దగాపడిన..గాయపడిన..ప్రజల స్వరం వినిపించే ఆయన్ని ప్రజలు సొంతం చేసుకున్నారు!

ఒకేఒక్కడు!
వెనక్కి తిరిగి చూడడు!
ప్రజల సరదాలు..సుఖసంతోషాలు పంచుకోవాలనుకునే మనస్తత్వం ఉన్న మనిషనిపిస్తారు.
డౌన్ టు ఎర్త్ !
ఆతిథ్యం నిత్యకృత్యం!

తనకన్నా బుడ్డాడిని సర్! సర్!అంటూ ఇంప్రెస్ చెయ్యలేరు.
దూరం పెరిగి ఉండవచ్చు..అడ్డగోలు యవ్వారాలు సహించలేక కావచ్చు..!

కారణాలు ఏమైనా ..ప్రభుత్వ విధానాలతో విభేదించారు.

అవకతవకల మీద ఆయన గొంతు విప్పారు.

అటు ఇటు మాటల దాడులు కొనసాగాయి.
చిలికి చిలికి గాలివాన అయింది.

అధికార పార్టీ కి...ముఖ్యంగా సలహాదారులకు..జగన్ రెడ్డి గారికి...పక్కలో బల్లెం లా మారారు.

ప్రభుత్వ తప్పిదాలను..వేటిని విడిచి పెట్టకుండా..చీల్చి చెండాడుతున్నారు.

ఆయనకు బదులు చెప్పలేని స్థితిలో ...ఆత్మరక్షణ లో పడింది అధికారపార్టీ!

ఆయన మీద కేసులు పెట్టారు.. మట్టగిడసలా తప్పించుకున్నారు.

ఇంకో పక్క ఆయన మాట వినేవారు రోజురోజుకి పెరుగుతున్నారు.

ఎన్నో చీకటి కోణాల్ని..వెలుగులోకి తీసుకు వస్తున్నారు.

అధినేత బెయిల్ రద్దుకు పిటిషన్ వేసారు.

పిటిషన్ వేసి ఊరుకోలేదు...సీబీఐ..కి అంత ప్రేమ ఎందుకో అయ్య గారి మీద ..అన్న కోణం లో శూలశోధన చేసారు..!

తీసుకెళ్ళి హింసించారు!
కింగ్ కోబ్రా తోకతొక్కారు!

వదులుతారా ! ఆయన !?

నలిపి నలిపి వదిలారు..!
గానుగాడించేసారు!
ఊచకోత! అరాచకం!
కంటి మీద కునుకు లేకుండా చేసారు!
కట్టల పాముల వల్ల కూడా పని అవ్వటం లేదు!

ఇది వరకు రామానంద్ సాగర్ రామాయణం కోసం ఒక తరం ఎదురు చూసేది...వారం వారం..!

ఇప్పుడు ప్రతిరోజూ రాజుగారి రచ్చబండ..!

ఆయన్ని ఎదుర్కోలేని వైసీపి నాయకత్వం..అధిక వ్యయం చేసింది!
రాజపూజ్యం సున్న..అవమానం నూరు!
గోచార ఫలాలు ఈ విధంగా ఉన్నాయి!

అక్కడ ఉన్నది పులి కాదు..గోడ వెనుక దాగిన పిల్లి అని జనానికి రుజువు చేసారు..రఘురాజు గారు.
ఆయన మాటల తూటాలు..నేరుగా తాకుతున్నాయి.

ఐదేళ్ళుగా నలిగి పోతున్న..ప్రభుత్వ బాధితులు..కి ఉపశమనం..ఆశ..ధైర్యం కలిగాయి..!
గడప గడపలో ఛీత్కారాలు!

ప్రజావ్యతిరేక నిర్ణయాలను ఎండగట్టడంలో రాజుగారి పాత్ర చిరస్మరణీయం!
అనన్య సామాన్యం!
వారిని అభినందించి..ఆదరించాల్సిందే!

వారు ప్రజల గొంతు!

వారి జన్మదినం..!
ఈ సందర్భంగా ..హృదయపూర్వక శుభాకాంక్షలు.

హాపీ బర్త్ డే రఘురామకృష్ణం రాజు గారు..!

**- అడుసుమిల్లి శ్రీనివాసరావు**

జనం గుండె చప్పుడు
# మహానాడు
5
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 15, మే 2024

## కాంగ్రెస్‌కు 12 నుంచి 14 స్థానాలు

◆ డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క

భూపాలపల్లి, మహానాడు:

భూపాలపల్లి జిల్లా మంథని మండలంలో మంత్రి దుద్దిళ్ల స్వగ్రామమైన ధన్వాడలో వివిధ దేవాలయాల వార్షికోత్సవాలకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క హాజరై పూజలు నిర్వ హించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. పార్లమెంటు ఎన్నికల్లో రాష్ట్రంలో 12 నుంచి 14 స్థానాలు కాంగ్రెస్ గెలుచుకోబోతోందని తెలిపారు. సమావేశంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ

రమణారావు, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్‌రావు, ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్‌రావు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సింగ్, భూపాలపల్లి ఎమ్మెల్యే గంటల సత్యనారాయణ పాల్గొన్నారు.

# జూన్ 4న వైకాపాకు పెద్దకర్మ

◆ నా జన్మదినోత్సవం రోజే... వైకాపా మరణం

◆ రాష్ట్ర రాజకీయ ముఖచిత్రంపై ఇక వైకాపా ఉండే అవకాశం లేదు

◆ నర్సాపురం పార్లమెంట్ సభ్యులు, అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రఘురామ కృష్ణంరాజు

నర్సాపురం, మహానాడు:

భవిష్యత్తులో రాష్ట్ర రాజకీయ ముఖచిత్రంలో వైకాపా ఉండే అవకాశమే లేదని నరసాపురం పార్లమెంట్ సభ్యులు, ఉండి అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రఘు రామకృష్ణం రాజు అన్నారు. మే 13వ తేదీన ప్రారంభమైన ఎన్నికల పోలింగ్ 14వ తేదీ ఉదయాన ముగిసిందన్న ఆయన, నా జన్మదినోత్సవం రోజే వైకాపా మరణ దినోత్సవం అని అన్నారు.

జూన్ 4వ తేదీన ఆ పార్టీ పెద్దకర్మ ఉంటుందని, అందరూ పాల్గొనాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి అత్యధిక మెజారిటీతో విజయం సాధిస్తుందన్నారు. మంగళవారం నాడు రచ్చబండ కార్యక్రమంలో భాగంగా రఘురామ కృష్ణంరాజు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా రాష్ట్రంలో ఏ వర్గం ప్రజలు సంతోషంగా లేరని, నేను రచ్చబండ కార్యక్రమంలో చెబుతూనే ఉన్నానని తెలిపారు. రాష్ట్రంలోని నాలుగు కోట్ల మందిలో ఉద్యోగులు, వారి అనుబంధ కుటుంబ సభ్యులే 40 లక్షల మంది ఉన్నారన్నారు.

ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులు నాలుగు లక్షల 50 వేల మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారన్న రఘురామ కృష్ణంరాజు, ఎన్నికల్లో పాల్గొన్న ఉద్యోగులు ఇంత పెద్ద ఎత్తున ఓటు హక్కు వినియోగించుకోవడం ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే కాదు, దేశ చరిత్రలోనే ఇదే ప్రప్రథమమన్నారు. గత ఎన్నికల్లో ఎంతో ప్రభుత్వ వ్యతిరేకత ఉందని చెప్పినప్పటికీ లక్షా 40 వేల నుంచి 70 వేల మంది మాత్రమే ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు.. ఓటు హక్కు వినియోగించుకున్న వారిలో 90 శాతం మంది ఉద్యోగులు, కూటమికే ఓటు వేశారని రఘురామ కృష్ణంరాజు తెలిపారు.

### సొంతూళ్లకు తరలివచ్చిన ఓటర్లు

ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకునేందుకు హైదరాబాదులో స్థిరపడిన వారితో పాటు ఇతర ప్రాంతాల లోనూ స్థిరపడిన వారు సంక్రాంతి పండగకు సొంత ఊర్లకు వచ్చిన దాని కంటే మించి వచ్చారని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. ఐదు గంటలకు గమ్యస్థానానికి చేరాల్సిన వారు, ట్రాఫిక్ రద్దీ కారణంగా పది నుంచి 12 గంటలు సమయం తీసుకున్నప్పటికీ ఓపికతో వచ్చి కసితో ఓటు వేశారన్నారు. హైదరాబాదులో ఎన్నికలు ఉన్నప్పటికీ, రాష్ట్రంలో ఈ రాక్షసుడిని వదిలించుకోవాలనే ఉద్దేశంతో ఎవరికి వారు తమ సొంత ఊర్లకు వచ్చి ఓటు వేశారన్నారు.

ఒక్క హైదరాబాదు నుంచే కాకుండా విదేశాలలో స్థిరపడిన వారు, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలో స్థిరపడినవారు కూడా తమ గ్రామాలకు వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. కేవలం ఒక్క హైదరాబాదు నుంచే 20 లక్షల మంది ఓటర్లు రాష్ట్రానికి తరలివచ్చారని, అందులో మహా అయితే పది నుంచి 20 వేల మంది వైకాపా కు పొరపాటున ఓటు వేసి ఉంటారన్నారు. మిగిలిన 19 లక్షల 80 వేల మంది తెలుగు దేశం పార్టీ నేతృత్వంలోని కూటమికి ఓటు వేశారన్నారు.

### జగన్మోహన్ రెడ్డి ఓడించేందుకు కసితో బయటకు వచ్చిన మహిళలు

మహిళలు అధికంగా ఓటింగ్‌లో పాల్గొన్నారని, జగన్మోహన్ రెడ్డిదే విజయమని సాక్షి దినపత్రికలో రాసుకోవడం హాస్యాస్పదంగా ఉందని రఘురామకృష్ణంరాజు అన్నారు. జగన్మోహన్ రెడ్డి మహిళలకు చేసిన అన్యాయానికి కసితో వారు బయటకు వచ్చి ఓటు వేశారని తెలిపారు. సంపూర్ణ మద్య నిషేధం అమలు చేస్తానని చెప్పి, మద్యం ద్వారా వచ్చే ఆదాయం తోనే అమ్మ ఒడి ఇతర సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తానని జగన్మోహన్ రెడ్డి జీవో జారీ చేశారని గుర్తు చేశారు.

మగువల మాంగల్యాలను తాకట్టు పెట్టి మహిళలకు ఏదో చేస్తున్నానని జగన్మోహన్ రెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మద్యం ద్వారా కొన్ని వేల కోట్ల రూపాయలను జగన్మోహన్ రెడ్డి సంపాదించాడన్నది పచ్చి నిజమని మహిళలు గ్రహించారన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మహిళలకు అద్భుతమైన హామీలను ఇచ్చారన్నారు. ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 18 సంవత్సరాలు దాటిన మహిళలకు పింఛన్ వచ్చే వయసు వరకు నెలకు 1500 రూపాయలు అందించాలని నిర్ణయించారన్నారు .

దీనితో మహిళలు పెద్ద ఎత్తున పోలింగ్ బూతుల వద్ద క్యూలైన్లలో నిలబడి జగన్మోహన్ రెడ్డిని ఓడించాలనే కసితో ఓటు వేశారని తెలిపారు. వైకాపా నాయకులు మధ్యాహ్నానికే పోలింగ్ కేంద్రాల వద్ద హ్యాండ్సప్ అని వెళ్లిపోయారన్నారు. ప్రజల్లో తిరుగుబాటు మొదలయ్యిందని రచ్చబండ కార్యక్రమంలో నేను ఎప్పటినుండో చెబుతూ ఉన్నాను. పోలింగ్ రోజు మంత్రి అంబటి రాంబాబు, వల్లభనేని వంశీ, కొట్టు సత్యనారాయణలపై ప్రజలు తిరగబడ్డారని గుర్తు చేశారు.

తెనాలి లో జరిగిన సంఘటన ప్రజల్లో వచ్చిన మార్పుకు అతిపెద్ద నిదర్శనం అని ఆయన పేర్కొన్నారు. పోలింగ్ రోజు ఎప్పుడు తెల్లారుతుందా... క్యూలైన్లలో నిలబడి జగన్మోహన్ రెడ్డిని ఓడిద్దామా అని ప్రజలు, ముఖ్యంగా మహిళలు ఎదురు చూస్తున్నారని నేను ఎప్పటినుండో రచ్చబండ కార్యక్రమంలో చెబుతూనే ఉన్నానని గుర్తు చేశారు.

### సర్వేలకు అందని ప్రజాభిప్రాయం

గతంలో ఎంతోమంది ఎన్నో సర్వేలను నిర్వహించారని, కానీ సర్వేలకు ప్రజాభిప్రాయం అందలేదని రఘురామ కృష్ణం రాజు తెలిపారు. మూస పద్ధతిలో నిర్వహించే సర్వేలు ప్రజల నాడిని పసిగట్ట లేకపోయాయన్నారు. కొన్ని వేల మంది బాధితులు, దగా పడిన వారు ప్రతిరోజు నాకు ఫోన్ చేసే వారని, వారంతా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ అరాచకాలను ఏకరువు పెట్టే వారన్నారు. తమ పేరును మాత్రం ఎక్కడా చెప్పవద్దని, ప్రజలకు అసలు విషయం చెప్పాలని కోరుకునే వారని తెలి

పారు. ప్రజల భయం నాకు అర్థం అయిందన్న ఆయన, ప్రజలంతా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నారని తెలిసిందన్నారు.

### పుట్టినరోజు నాడే మళ్లీ పుడతాననుకోలేదు

పుట్టినరోజు నాడే మళ్లీ పుడతానని అనుకోలేదని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. నా పుట్టినరోజే చచ్చిపోయిన రోజు అవుతుందని అనుకున్నానని, పుట్టినరోజు తిరిగి మళ్లీ పుడతానని అనుకోలేదన్నారు. నాకు గుండె ఆపరేషన్ జరిగిన కొన్ని నెలల తర్వాత హైదరాబాదులో ఉండగా జగన్మోహన్ రెడ్డి మతానికి చెందిన ఒక పోలీసు అధికారి నన్ను కిడ్నాప్ చేసినంత పని చేశాడు. తొలుత జగన్మోహన్ రెడ్డి ఇంటికి తీసుకువెళ్లి కొట్టాలనుకున్నారని కానీ కేంద్ర బలగాలు నాతో ఉండడంతో ఆ ప్రతిపాదన విరమించుకున్నారని తెలిపారు. నన్ను అక్రమంగా నిర్బంధించి సిఐడి కేంద్ర కార్యాలయానికి తరలించి చిత్రహింసలకు గురి చేశారన్నారు.

నన్ను చంపేయమని జగన్మోహన్ రెడ్డి ఆదేశించినప్పటికీ, డి ఐ జి ర్యాంకులో ఉన్న ఒక అధికారి భయపడి తనని తాను రక్షించుకోవడానికి సీఎం ఆదేశాలను కాదనుకొని, నన్ను చంపకుండా వదిలేశారని రఘు రామ కృష్ణంరాజు తెలిపారు. ఈ సంఘటనకు ముందు తరువాత నా రచ్చబండ కార్యక్రమాలను తిలకిస్తే స్పష్టమైన మార్పు కనిపిస్తుందన్నారు. అప్పటి వరకు జగన్మోహన్ రెడ్డిలో మార్పు వస్తే చాలని కోరుకున్నానని, ఎప్పుడైతే నన్ను చంపాలని చూశాడో ఆ తరువాత జగన్మోహన్ రెడ్డిని మార్చాలని నేను నిర్ణయించుకున్నానని రఘురామకృష్ణం రాజు తెలిపారు.

నా పుట్టినరోజు అయిన మే 14వ తేదీన అపహరించి చిత్రహింసలకు గురిచేసి 15వ తేదీ తెల్లవారుజామున చంపించాలని జగన్మోహన్ రెడ్డి చూశారన్నారు. రాజకీయాలలో ఇటువంటి క్రూర మృగం ఉండకూడదని అప్పుడే నిర్ణయించుకున్నాను. చనిపోవలసిన నన్ను భగవంతుడు అందుకే బ్రతికించాడని భావించి, మానవ రూపంలో ఉన్న ఈ మృగాన్ని రాజకీయాలకు దూరంగా ఉంచడమే ధ్యేయంగా పని చేశానని తెలిపారు.

### అప్పటివరకు పొత్తుల గురించి మాట్లాడలేదు

జగన్మోహన్ రెడ్డి పోలీసుల చేత నన్ను అపహరించి చిత్రహింసలకు గురి చేయనంతవరకు నేను పొత్తుల గురించి మాట్లాడలేదని రఘురామ కృష్ణంరాజు గుర్తు చేశారు. ఎప్పుడైతే పోలీసుల చేత నన్ను చంపించాలని చూశాడో అప్పుడే పొత్తుల గురించి మాట్లాడాడని పేర్కొన్నారు. తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కలువాల్సిన అవసరం ఉందని, ఆ తర్వాత బిజెపి వీరితో కలుస్తుందని చెప్పానని గుర్తు చేశారు.

బిజెపి పట్ల అప్పుడు ప్రజల్లో చాలా అపోహలు ఉన్నాయని, జగన్మోహన్ రెడ్డికి బిజెపి కొమ్ముకాస్తుందని ప్రజలంతా భావిస్తూ వచ్చారన్నారు. రెండు సంవత్సరాల క్రితమే ఈ పొత్తు ప్రతిపాదన గురించి నేను చెప్పానని గుర్తు చేశారు. అప్పట్లో ఈ పొత్తు ప్రతిపాదన నమ్మశక్యం కానీ నిజంగా ఉండిందన్నారు. ఎవరికి కూడా పాయింట్ వన్ పర్సెంట్ ఈ పొత్తు పై నమ్మకం లేదన్నారు. భీమవరంలో 7 నుంచి 8 నెలల క్రితం వరకు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కలవరని పందాలు కూడా కాశారని రఘురామ కృష్ణంరాజు తెలిపారు.

మీ మీద నమ్మకంతోనే మేము పందాలు కాశామని మీరు చెప్పిందే నిజమయిందని చాలామంది నాతో చెప్పారన్నారు. వాస్తవంగా అందరూ కలవాలన్నది నా ఆశయమని... నిజం చేయగలనన్నది నా నమ్మకం అని ఆ దిశగానే పని చేసినట్లు రఘురామ కృష్ణంరాజు తెలిపారు. రాష్ట్రానికి జగన్మోహన్ రెడ్డిని మార్చడం తప్ప మరొక ఆప్షన్ లేదని భావించానని ఈలోగా రకరకాల రాజకీయ పరిణామాల నేపథ్యంలో చంద్రబాబు నాయుడు పవన్‌కళ్యాణ్ కలిసి పోటీ చేయాలని నిర్ణయించుకోవడం, వారితో బీజేపీ జత కలవడం జరిగిందన్నారు.

### కూటమి అత్యద్భుత విజయం ఖాయం

రాష్ట్రవ్యాప్తంగా కూటమి అత్యద్భుత విజయాన్ని సాధించడం ఖాయమని రఘు రామ కృష్ణంరాజు తెలిపారు. రాయలసీమ ప్రాంతానికి చెందిన 40 నుంచి 50 మంది నాయకులు నేను మాట్లాడాను. ఎంతోమంది బాహాటంగానే జగన్మోహన్ రెడ్డిని ఓడించాలని ముందుకు వచ్చారు. రాయలసీమ ప్రాంతంలో కూటమి కనీసంగా 35 స్థానాలను గెలుచుకుంటుందని, ఆ పైన గెలుచుకున్న ఆశ్చర్యపోనవసరం లేదన్నారు.

ఉభయగోదావరి జిల్లాలు, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలలో కూటమికి తిరుగు లేదన్నారు. గతంలో బ్రదర్ అనిల్, ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ చెప్పినట్లుగా 151లో ఎటువైపు ఒకటి లేకుండా పోతుందోనని పేర్కొన్నారని గుర్తు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో 151 అంకె లోని వెనుక నున్న ఒకటి లేకుండా పోయే అవకాశం ఉందన్నారు. క్షేత్రస్థాయి వాస్తవాలను పరిశీలిస్తే, వైకాపాకు కేవలం 15 స్థానాలు మాత్రమే దక్కవచ్చునని రఘురామ కృష్ణంరాజు తెలిపారు.

పోలింగ్ ముగిసిన అనంతరం మీడియాతో మాట్లాడిన సజ్జల రామకృష్ణారెడ్డి ముఖ కవళికలను గమనించానని, ఏడుస్తున్నాడని తెలిపారు. సజ్జల మీడియా సమావేశంలో సంధి ప్రేలాపనలను పేలారని, ఇక జగన్మోహన్ రెడ్డి విదేశాలకు వెళ్లేందుకు అన్ని సిద్ధం చేసుకుంటున్నారన్నారు.

సిబిఐని మేనేజ్ చేసుకుని విదేశాలకు వెళ్లేందుకు అనుమతి సాధిస్తారని, ఫలితాలు మెరుగ్గా ఉంటే తిరిగి వస్తారని, లేకపోతే ఏమి చేస్తారో చూడాలన్నారు. ఎన్నికల అనంతరం రాష్ట్ర రాజకీయ ముఖచిత్రంపై వైకాపా ఉండే అవకాశం లేదని రఘురామకృష్ణంరాజు తెలిపారు. ఆ పార్టీలోని పెద్ద పెద్ద నాయకులు త్వరలోనే ప్రత్యామ్నాయ వేదికల వైపు అడుగులు వేస్తారన్నారు.

### నియోజకవర్గంలో నా జన్మదిన, పునర్ జన్మదిన వేడుకలను జరుపుకున్నాను

నియోజకవర్గ పరిధిలో నా జన్మదిన, పునర్ జన్మదిన వేడుకలను జరుపుకున్నట్లు రఘురామకృష్ణం రాజు తెలిపారు. జైల్లో ఏదైతే శపథం చేశానో, ఆ శపథం, నా ఆశయం నెరవేరిందన్నారు. ఎన్నికల ఫలితాలకు ముందుగానే శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రజల కోరికను మన్నించినందుకు, ప్రజలకు రాజ్యాంగ హక్కులను తిరిగి కల్పించినందుకు కృతజ్ఞతలను తెలియజేస్తానని చెప్పారు.

ప్రజాస్వామ్యాన్ని గౌరవించే ప్రతి ఒక్కరూ నిశ్చింతగా ఉండవచ్చునని, ఇన్నాళ్లు భయపడిన వారు నిర్భయంగా ఉండాలని, రాష్ట్ర రాజకీయ చిత్రపటంలో జగన్మోహన్ రెడ్డి అనే వ్యక్తి లేకుండా పోతారన్నారు. సాక్షి దినపత్రికను చదివి ఎవరైనా పందాలు కాస్తే ఓడిపోతారని, మా పార్టీ నాయకులే బాగుపడతారని తెలిసినప్పటికీ, మీరు నష్టపోకూడదని చెబుతున్నట్లు రఘురామ కృష్ణంరాజు వెల్లడించారు.

### జగన్మోహన్ రెడ్డి జీసస్ కాదు... బైబిల్‌లోని సైతాన్

జగన్మోహన్ రెడ్డి జీసస్ కాదని, బైబిల్ లోని సైతాన్ అని రఘురామకృష్ణం రాజు అన్నారు. నేను క్రైస్తవ మత వ్యతిరేకుడనని సాక్షి దినపత్రిక, టీవీ ఛానల్ పదేపదే తప్పుడు ప్రచారాన్ని చేసి, నన్ను క్రైస్తవ ద్వేషిగా చిత్రీకరించే ప్రయత్నం చేశాయన్నారు. ఇక నా ప్రత్యర్థులు ఇదే విషయాన్ని సోషల్ మీడియాలో ప్రచారం చేస్తూ, ప్రజల్ని తప్పుదారి పట్టించే ప్రయత్నం చేశారన్నారు. నేను క్రైస్తవ మత వ్యతిరేకుడినని ప్రచారం చేయడం దారుణమని రఘురామ కృష్ణంరాజు ఆవేదన వ్యక్తం చేశారు.

గతంలోనూ ఇదే విషయాన్ని చెప్పానని, అయినా కావాలని కొంతమంది అదే పనిగా ప్రచారం చేస్తున్నారన్నారు. నేను క్రైస్తవ మతానికి వ్యతిరేకిని కాదని, ఏ వ్యక్తి అయితే ఈ రాష్ట్రానికి శనిలా దాపురించారో, ఆ వ్యక్తి యాదృచ్ఛికంగా క్రైస్తవుడని పేర్కొన్నారు. అతడు హిందువైనా, ముస్లిం అయినా నేను కచ్చితంగా వ్యతిరేకంగా పోరాడి ఉండే వాడినని తెలిపారు. ప్రజా కంటకుడైన వ్యక్తికి వ్యతిరేకంగా పోరాడుతున్న నన్ను, క్రైస్తవ ద్వేషిగా చిత్రీకరించడం అన్యాయం అన్నారు.

నేను క్రైస్తవ మతాన్ని గౌరవ స్థానాన్ని పేర్కొన్న రఘురామ కృష్ణంరాజు, తాను బాల్యం లో మిషనరీ స్కూల్లో, కాలేజీలలో చదువుకున్నానని గుర్తు చేశారు. గతంలోనూ ప్రధానమంత్రి మోడీ రాష్ట్రానికి విచ్చేసిన సందర్భంలోను క్రైస్తవ సంఘాలను అడ్డుపెట్టుకొని విజయవాడ, గుంటూరు రైల్వే స్టేషన్లలో నాకు వ్యతిరేకంగా జగన్మోహన్ రెడ్డి ర్యాలీని నిర్వహించేలా ఉసిగొలిపారన్నారు. అలాగే నాపై తప్పుడు కేసులు పెట్టించే ప్రయత్నం విస్తృతంగా చేశారని తెలిపారు.

### 150 పైగా స్థానాలలో కూటమి గెలుపు

రాష్ట్రంలో 150 పైగా స్థానాలలో కూటమి విజయం సాధించి, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు పదవి ప్రమాణ స్వీకారం చేస్తారని రఘురామకృష్ణంరాజు తెలిపారు. పిఠాపురంలో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కు 50 నుంచి 55 వేల మెజారిటీ లభిస్తుందని ఆశించినప్పటికీ, 45 వేల మెజారిటీ లభించే అవకాశం ఉందన్నారు. కుప్పంలో చంద్రబాబు నాయుడు 60 వేల మెజారిటీతో విజయం సాధించబోతున్నారని తెలిపారు. ఓటుకు నాలుగు నుంచి ఐదువేల రూపాయలు కుప్పం నియోజకవర్గంలో వైకాపా నేతలు పంచినప్పటికీ, ఓటర్లు చంద్రబాబు నాయుడు నాయకత్వాన్నే కోరుకున్నారన్నారు.

సత్తెనపల్లిలో మంత్రి అంబటి రాంబాబుపై కన్నా లక్ష్మీనారాయణ భారీ మెజారిటీతో విజయం సాధిస్తారన్నారు. గోదావరి జిల్లాలలో వార్ వన్ సైడేనని, కూటమి క్లీన్ స్వీప్ చేస్తుందని తెలిపారు. రెండవసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి పదవీ ప్రమాణ స్వీకారం చేయబోతున్నారని మంత్రి పెద్దిరెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందించాలని మీడియా ప్రతినిధులు కోరగా పెద్దిరెడ్డి ఓటమి పాలవుతున్నారని, ఇక జగన్మోహన్ రెడ్డి రెండవసారి ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం ఎక్కడ చేస్తారంటూ ఎద్దేవా చేశారు.

వైకాపా తరపున పోటీ చేసిన ప్రముఖ నాయకులంతా ఈసారి ఓడిపోబోతున్నారని చెప్పారు. రాజంపేట పార్లమెంట్ స్థానం నుంచి కిరణ్ కుమార్ రెడ్డి గెలవబోతున్నారని, జగన్మోహన్ రెడ్డి తల్లి, పినతల్లి ఇద్దరు చెల్లెలు ఆయన్ని ఓడించాలనికోరుతుంటే, మహిళలు జగన్మోహన్ రెడ్డికి ఎందుకు ఓటేస్తారని మీడియా ప్రతినిధులను రఘురామకృష్ణం రాజు ఎదురు ప్రశ్నించారు.

### ఉండిలో మంచి మెజారిటీతో గెలుస్తా

ఉండి అసెంబ్లీ నియోజకవర్గంలో మంచి మెజారిటీతో విజయం సాధిస్తానని రఘురామ కృష్ణంరాజు ధీమా వ్యక్తం చేశారు.

నాపై పోటీ చేసిన ఇద్దరు అభ్యర్థులు ఒకే పార్టీకి చెందిన వారిని, అధికారికంగా బరిలో నిలిచిన అభ్యర్థికి, అనధికారికంగా బరిలో నిలిచిన అభ్యర్థికి వైకాపా నాయకత్వం ఎప్పుడు ఎంతెంత ఆర్థిక సహాయం చేసిందో లెక్కలన్నీ ఉన్నాయన్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
6
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 15, మే 2024

## కార్యకర్తల తెగువ అభినందనీయం

- అండగా నిలిచిన ఓటర్లకు కృతజ్ఞతలు
- దర్శి టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మహానాడు:

వైసీపీ దాడులకు ఎదురొడ్డి నిలబడి పార్టీ శ్రేణులు, ఓటర్లు ఓటేసి అండగా నిలవడం మరిచిపోలేనని దర్శి టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి కొనియాడారు. మంగళవారం కూట మి నాయకులు, కార్యకర్తలు ఆమెను కలిసి అభినందించారు. అనంతరం లక్ష్మి మాట్లాడుతూ కూటమి కార్యకర్తలు, నాయకులు, వీర మహిళలు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో కొన్ని ఘటనలు జరిగినా శాంతియుతంగా ఎదుర్కొన్నట్లు తెలిపారు. బొట్లపాలెం గ్రామంలో పార్టీ వారిని ఓటేయకుండా బీసీలపై దాడులు చేసి గాయపరిచి ఏజెంట్లను లాగి పడేశారని, కత్తితో దాడి చేసేందుకు యత్నిం చారని తెలిపారు.

దర్శి పట్టణం కురిచేడు రోడ్డులో రిగ్గింగ్‌కు యత్నించిన వారిని అడ్డుకున్న మా కార్యకర్తలపై వైసీపీ అభ్యర్థి శివప్రసాద్‌రెడ్డి సమక్షంలో దాడులకు తెగబడ్డారు. పోలీసులు వారి ఆగడాలను ఆపడంలో విఫలమయ్యారని విమర్శించారు. తనకు సహకరించిన ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి, అన్న రాఘవరెడ్డి, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, పిచ్చయ్య, పమిడి రమేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## పల్నాడులో హింసను ఖండించిన టీడీపీ అభ్యర్థులు

- కలెక్టర్, ఎస్పీ ఉన్నా దాడులు ఆగలేదు
- ముందుగానే రాళ్ల కుప్పలు, కర్రలు తెచ్చారు
- అటువంటి చోట రీ పోలింగ్ నిర్వహించాలి
- మాచర్లలో పిన్నెల్లి తమ్ముడి అరాచకాలు
- నరసరావుపేటలో అభ్యర్థులపై దాడి హేయం
- పోలింగ్ శాతాన్ని తగ్గించేందుకు కుట్ర పన్నారు

నరసరావుపేట, మహానాడు:

పల్నాడు జిల్లాలో వైసీపీ శ్రేణుల దాడులు, అరాచకాలపై పల్నాడు జిల్లా టీడీపీ అభ్యర్థులు ఫైర్ అయ్యారు. రాష్ట్రంలోనే ఎక్కువగా హింసాత్మక ఘటనలు జరిగాయని, పోలీసులు, అధికారులు ప్రేక్షకపాత్ర పోషించారని ధ్వజమెత్తారు. పల్నాడు జిల్లా టీడీపీ కార్యాలయంలో మంగళవారం టీడీపీ నేతలు విలేఖరుల సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు కొమ్మలపాటి శ్రీధర్, ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు, జిల్లా పరిధిలో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు నరసరావుపేట చదలవాడ అరవిందబాబు, వినుకొండ జి.వి.ఆంజనేయులు, మాచర్ల జూలకంటి బ్రహ్మానంద రెడ్డి, చిలకలూరిపేట పత్తిపాటి పుల్లారావు, పెదకూరపాడు భాష్యం ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ నిన్న ఓటింగ్ చూసిన తర్వాత పార్లమెంట్‌లో మా విజయం ఖాయ మైందన్నారు. దాడులు జరిగిన పోలింగ్ కేంద్రాల వద్ద వెంటనే రీ పోలింగ్ జరిపించాలని కోరారు. నిన్న జిల్లాలో వైసీపీ శ్రేణులు అనేక దాడులకు తెగబడ్డారని తెలిపారు.

### కలెక్టర్, ఎస్పీ ఉన్నా దాడులు ఆగలేదు

మాచర్ల అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ పల్నాడు జిల్లాలోనే ఎస్పీ, కలెక్టర్ ఇద్దరూ ఉన్నా ఎక్కడా దాడులు ఆగ లేదు. వైసీపీ నేతలకు పోలీసులు కొమ్ముకాశారు. రెంటాల గ్రామంలో మా ఏజెంట్లను పోలింగ్ బూత్ నుంచి ఉదయం 7 గంటలకే బయటకు నెట్టేశారు. జరిగిన ఘటనపై మేము ఫిర్యాదు ఇస్తే కేసు నమోదు చేయలేదు. జరుగుతున్నదంతా ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. వైసీపీ నేతలు మాపై కళ్లలో కారం కొట్టి మరీ దాడి చేశారు. స్వయంగా మా కార్యకర్తలపై ఎమ్మెల్యే పిన్నెల్లి తమ్ముడు వెంకట రామిరెడ్డి దాడి చేసి కార్యకర్తలను కారుతో ఢీకొట్టాడు. పల్నాడులో వైసీపీ నేతల వాహనాలలో రాడ్లు, కర్రలు, ఇతర మారణాయుధాలు పెట్టుకుని తిరుగుతున్నారు.

### వైసీపీకి తొత్తులుగా పోలీసు వ్యవస్థ

నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు కృష్ణదేవరాయలు మాటా ్లడుతూ పల్నాడులో ప్రజా స్వామ్యం లేదని నిన్నటితోనే తెలిసింది. పోలీసులు మా పోలింగ్ శాతం తగ్గించడానికి ప్రయత్నించారు. పోలీస్ వ్యవస్థ వైసీపీ నేతలకు తొత్తులుగా మారింది. దొండపాడులో పోలీసులు, సబ్ కలెక్టర్ ముందే నాపై దాడి జరిగింది. నియోజకవర్గంలో పోలీసులు పోలింగ్ కేంద్రాల వద్ద వైసీపీ నేతలకు అనుకూలంగా పని చేశారు. నరసరావుపేటలో వైసీపీ శ్రేణులు నడిరోడ్డులో చదలవాడ అరవిందబాబుపై దాడి చేసి కార్లను ధ్వంసం చేశారు. పోలీసులు, అధికారులపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయబోతున్నాం. పల్నాడు జిల్లాలో 80 శాతం మంది ఓటుహక్కు వినియోగించుకోవటం సంతోషకరం.

### పోలింగ్ శాతం తగ్గించడానికి కుట్ర

చిలకలూరిపేట కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు మాట్లా డుతూ పోలింగ్ పర్సంటేజ్ తగ్గించడంలో ఒక కుట్ర కోణం దాగి ఉందని మా అనుమానం. నిన్న ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈవీఎం మిషన్‌లు చాలా స్లోగా పనిచేశాయి. చిలకలూరిపేట నియో జకవర్గ పరిధిలో అనేక గ్రామాల్లో వైసీపీ నేతలు మొత్తం ప్రతి గ్రామంలో పోలింగ్ బూత్ వద్ద రాళ్ల కుప్పలు, కర్రలు ఎందుకు పెట్టుకున్నారు. ఓటమి భయంతోనే పలు గ్రామాల్లో మా కార్యకర్తలపై దాడులు చేశారు. పల్నాడులో పోలింగ్ జరగకుండా ఈవీఎం మిషన్లు బద్దలు కొట్టడానికి వైసీపీ వర్గీయులు పూనుకున్నారు.

### జగన్‌రెడ్డి ప్రోద్బలంతోనే రాళ్లు తోలించారు

సత్తెనపల్లి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సీఎం జగన్‌రెడ్డి ప్రోద్బలంతోనే రాష్ట్ర వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాల వద్ద వైసీపీ నేతలు రాళ్లు తోలించారు. సత్తెనపల్లిలో ఓటింగ్ పర్సం టేజ్ తగ్గించడానికి అనేక కుట్రలకు తెరలేపారు. ఓటర్లను భయ భ్రాంతులకు గురిచేయాలని కుట్రలకు తెరదించారు. వైసీపీ నేతలు చేసే అరాచకాలకు ఎదురు నిలబడి మా కార్యకర్తలు పోలింగ్ చేశారు. ఈ ఆరాచక ప్రభుత్వం ఇక పోయింది. జగన్ ఇంటికి వెళతాడా..జైలుకు వెళతాడా అనేది కాలమే నిర్ణయిస్తుంది.

### ఓటమి భయంతో హింస

వినుకొండ అభ్యర్థి జి.వి.ఆంజనేయులు మాట్లాడుతూ కూటమి భారీ విజయం సాధిస్తుం దని ముందు నుంచీ చెబుతున్నాం. 150కి పైగా సీట్లతో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణం చేస్తారు. గణనీయంగా పెరిగిన ఓటింగ్ కూడా కూటమి విజయానికి సంకే తం. పల్నాడులో ఓటమి భయంలోనే అధికార పార్టీకి హింసకు పాల్పడిరది. వినుకొండ హింసకు నూటికి వెయ్యి శాతం వైకాపా కుట్రలే కారణం. నూజెండ్ల, శావల్యాపురం హింసపై తక్షణం కఠినచర్యలు తీసుకోవాలి. హింసను అరికట్ట లేని పోలీసులను తక్షణం ఇంటికి పంపించేయాలి. రాబోతున్నది ప్రజాప్రభుత్వం అని గుర్తుపెట్టుకుని మసులు కుంటే మంచిది.

## బీజేపీ, శివసేన ప్రభుత్వం భారీ కుంభకోణం

- రూ.10 వేల కోట్లు దిగమింగిన షిండే, ఫడ్నవీస్
- అంబులెన్స్‌ల కొనుగోళ్లలో చేతివాటం
- బాంబే హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం
- గప్‌చుప్‌గా అవినీతి ప్రసార మాధ్యమాలు

మహారాష్ట్ర, మహానాడు:

షిండే-ఫడ్నవీస్ ప్రభుత్వం రూ.10 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడినట్లు ఓ టీవీ చానల్ సంచలనాత్మక కథనం ప్రసారం చేసింది. అంబులెన్స్‌ల కొనుగోలు ఒప్పందం దుర్వినియోగంపై బాంబే హైకోర్టు షిండే-ఫడ్నవీస్ ప్రభుత్వాన్ని వివరణ కోరింది. సుమీత్ ఫెసిలిటీస్, బీవీజీ కంపెనీలు ప్రభుత్వానికి రూ.10 వేల కోట్ల విలువైన అంబులెన్స్‌లను అందించడానికి టెండర్‌ను పొందింది. ముఖ్యమంత్రి షిండే (శివసేన), ఉపముఖ్యమంత్రి ఫడ్నవీస్ (బీజేపీ) ప్రభుత్వం టెండర్ నిబంధనలను మార్చాలని ఆరోగ్య శాఖ కమిషనర్ ధీరజ్‌కుమార్‌పై ఒత్తిడి తెచ్చిందని ఆరోపించారు. సుమీత్ ఫెసిలిటీస్, బీవీజీ అనే రెండు కంపెనీలకు ప్రయోజనం చేకూర్చేందుకు టెండర్ బిడ్డింగ్ ధర అసలు ధర కంటే రెట్టింపు చేశారు. ప్రీ-బిడ్ సమావేశం తీసుకోలేదు. టెండర్ ఫైలులో అవకతవకలు జరిగాయని వికాస్ లవండే అనే వ్యక్తి బాంబే హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశాడు. అయితే ఇప్పటివరకు ఏ మీడియా దీనిని ప్రసారం చేయలేదు. ఓ టీవీ చానల్ తొలిసా రిగా దీనిని ప్రసారం చేసింది. ఇంత భారీ కుంభకోణం జరిగినా ప్రధాన ప్రసార మాధ్యమాలు దాని గురించి ప్రైమ్ టైమ్ డిబేట్ చేయడం మర్చిపోయారా? మీడియా పూర్తిగా అమ్ముడు పోయిందా? ఈ అంబులెన్స్ స్కామ్ గురించి తెలుసుకునే అర్హత భారతీయులకు లేదా? మరాఠీ సామ్ టీవీ ప్రశ్నించింది.

## జూన్ 4 తర్వాత యరపతినేని మార్క్ రాజకీయం

- కాసు మహేష్‌రెడ్డికి బుద్ధి చెప్పడం తథ్యం
- పెట్రోల్ బాంబులు, నాటు బాంబులతో తెగబడ్డారు
- గురజాల టీడీపీ అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు
- తంగెడలో బాధిత కుటుంబాలకు పరామర్శ, ఆర్థికసాయం

గురజాల, మహానాడు:

పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం తంగెడ గ్రామంలో పోలింగ్ సందర్భంగా సోమవారం జరిగిన విధ్వంసకరమైన ఘటనకు సంబంధించి గురజాల టీడీపీ అభ్యర్థి యరపతినేని శ్రీనివాస రావు మంగళవారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా తంగెడ గ్రామంలో వైసీపీ నాయకులు విధ్వంసం సృష్టించారని, ఓడిపోతారు అనే భయంతో కాసు మహేష్ రెడ్డి అనుచరులు గ్రామంలో నాటు బాంబులు, పెట్రోల్ బాంబులతో దాడికి తెగబడ్డారని ధ్వజమెత్తారు. ముస్లిం మైనారిటీ వర్గాలకు చెందిన దివ్యాంగులు అయిన షేక్ సబి, తండా జానీబాషా షాపులపై బాంబులు వేసి తగలబెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో కాసు మహేష్‌రెడ్డిని ఇంటికి పంపించ డానికి ప్రజలు సిద్ధమయ్యారని తెలిపారు. అనంతరం నష్ట పోయిన కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. రాబోయే ఉమ్మడి ప్రభుత్వంలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తను ఆదుకుంటామని, గురజాల నియోజకవర్గం అభివృద్ధి పథంలో తీసుకెళ్లి యరపతినేని మార్కు రాజకీయాన్ని చూస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## రాష్ట్రానికి మోదీ గ్యారంటీతో ప్రజల్లో చైతన్యం

- పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు, ప్రాజెక్టులే ధ్యేయం
- బీజేపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు వనమా నరేంద్ర

గుంటూరు, మహానాడు:

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోదీ గ్యారంటీ అని ప్రజలు విశ్వసించినందు వల్లే ఓటింగ్‌కు పెద్దఎత్తున తరలి వచ్చారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వనమా నరేంద్ర కుమార్ అన్నారు. గుంటూరులో మంగళవారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో ప్రధానిగా మోదీ, రాష్ట్రంలో సీఎంగా చంద్రబాబు అవుతారని అన్నారు. గుంటూరు పార్ల మెంట్‌కు పోటీ చేసిన పెమ్మసాని ప్రజలకు ఎంతో దగ్గరయ్యా రని, ఆయన ఆలోచనలతో గుంటూరును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తారని తెలిపారు. పార్లమెంటు పరిధిలో అసెంబ్లీలకు పోటీ చేసిన నజీర్ అహ్మద్, గల్లా మాధవి, నారా లోకేష్, నాదెండ్ల మనోహర్, ధూళిపాళ్ల నరేంద్ర, రామాంజనేయులు విస్తృతంగా పర్యటించారన్నారు. బీజేపీ కార్యకర్తలు విజయ సంకల్ప దీక్షతో పని చేశారని అన్నారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ కూటమిని విజయం దిశగా నడిపించినందుకు రాష్ట్ర ప్రజలు ధన్యవాదాలు చెప్పాలని అన్నారు. ఈ రాష్ట్ర అభివృద్ధికి పరిశ్రమలు తీసుకురావడం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం తమ ప్రధాన ధ్యేయమన్నారు. కేంద్రం నుంచి వచ్చే ప్రతి ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసమే కేటాయిస్తారని ఆకాంక్షించా రు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చరకకుమార్ గౌడ్, ఉపాధ్యక్షుడు తులసి యోగేష్, పెరుమాళ్ల అనంత పద్మనాభం, మంత్రి సుగుణ, పొన్నూరు అసెంబ్లీ కన్వీనర్ వరికూటి వీర సుధాకర్, మండల అధ్యక్షుడు పెమ్మరాజు సుధాకర్, సురేష్ జ్జెన్, మండల ప్రధాన కార్యదర్శి కృష్ణచ్కైతన్య, జిల్లా కార్యవర్గ సభ్యులు రమాదేవి పాల్గొన్నారు.

## 2019 కంటే ఎక్కువగా సైలెంట్ ఓటింగ్

- అణిచివేత వర్సెస్ ఆత్మాభిమానం మధ్య ఎన్నికలు
- బలంగా ప్రజల్లోకి ల్యాండ్ ట్యాటిలింగ్ ప్రచారాస్త్రం
- కూటమి పొత్తును నిలబెట్టిన ప్రజలు




అమరావతి,

ఈసారి సామాన్య ఓటరు అసలు భయపడలేదు. సైలెంట్ ఓటింగ్ ఎక్కువగా ప్రభు త్వాలకు వ్యతిరేకంగా జరుగుతుంది. ప్రజలకు పాలకులు ఏమి చేసినా, చేయకపోయినా హింస, అణిచివేత, అహంకారాన్ని మాత్రం తట్టుకోలేరు. ఎంత గొప్పవాడ్నైనా మూల్యం చెల్లించుకోవాల్సిందే. ఈ ఎన్నికలు హింస, అణిచివేత, అహంకారం వర్సెస్ ఆత్మాభిమా నం మధ్య జరిగాయి. మామూలుగా అయితే టీడీపీ పొత్తులో చేసిన కొన్ని ప్రయోగాల వల్ల చాలా బలహీనం కావాలి కానీ, ప్రజలు బలహీనం కానివ్వలేదు. ప్రతిపక్షాన్ని నిలబెట్టుకున్నారు. అలాగే ల్యాండ్ ట్యాటిలింగ్ యాక్ట్ మీద న్యాయవాదులు నిరసనలు, నిరాహారదీక్షలు చేశారు కానీ, ఎవరూ పట్టించుకోలేదు. అది వాళ్ల సమస్య మాత్రమే అనుకున్నారు. నిజంగా ఆ సమయంలోనే ప్రతిపక్షాలు రచ్చ చేసి ఉంటే ప్రభుత్వానికి సమస్య పరిష్కారం చేసుకోవడానికి అవకాశం ఇచ్చినట్లు అయ్యేది. లాస్ట్ మూమెంట్‌లో ల్యాండ్ ట్యాటిలింగ్ యాక్ట్‌ను ప్రతిపక్షాలు ప్రచారాస్త్రంగా తీసుకోవడంతో ప్రజల్లోకి బలంగా వెళ్లింది. దానిని షార్ట్ అవుట్ చేసుకునే సమయం ప్రభుత్వానికి దొరకలేదు. ఈ అంశం కూడా ప్రజల మీద బాగా ప్రభావం చూపింది. ప్రజాస్వామ్యంలో హింసకు, అణిచివేతకు, అహం కారానికి తావు లేదు. కనుక పాలకులు ఎప్పుడూ ఈ విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 15, మే 2024

### కవితకు మరోసారి
# బిగ్ షాక్

- కస్టడీ పొడిగిస్తూ కోర్టు తీర్పు

ఢిల్లీ

లిక్కర్ పాలసీ కేసులో అరెస్టు అయి జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను మంగళవారం ఈడీ అధికారులు వర్చువల్‌గా కోర్టులో హాజరుపరిచారు. ఎనిమిది వేల పేజీలతో సప్లిమెంటరీ చార్జిషీట్‌ను దాఖలు చేసింది. దాంతో కోర్టు జ్యుడీషి యల్ కస్టడీని మరోసారి ఈ నెల 20 వరకు కస్టడీని పొడిగిస్తూ తీర్పు చెప్పింది. ఇప్పటికే సీబీఐ కేసులో ఆమెకు కోర్టు ఈ నెల 20 వరకు కస్టడీ విధించిన విషయం తెలిసిందే. సప్లిమెంటరీ చార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకునే అంశంపై 20న విచారిస్తామని జడ్జి తెలిపారు.

### కారంపూడిలో టీడీపీ
# కార్యాలయం ధ్వంసం

- కారంపూడి సిఐ నారాయణస్వామిపై దాడి,
- తీవ్ర గాయాలు
- కొనసాగుతున్న ఉద్రిక్తతలు
- వైసిపి, టిడిపి శ్రేణుల మొహరింపు
- కారంపూడిలో యుద్ధ వాతావరణం

కారంపూడి, మహానాడు:

పోలింగ్ నేపథ్యంలో పల్నాడు జిల్లా కారంపూడి పట్టణం, కారంపూడి మండలం ఒప్పిచర్ల గ్రామాల్లో తెలుగుదేశం, వైసీపీ శ్రేణులు పరస్పర దాడులకు దిగాయి. దీంతో మండలంలో ఉద్రికత్త వాతావరణం నెలకొంది. వాహనాలకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ధ్వంసం చేశారు.

# టీడీపీతో పోలీసులు, ఎన్నికల కమిషన్ కుమ్మక్కు

- రూరల్ సీఐ డబ్బు తీసుకుని వారికి పనిచేశాడు
- దమ్మాలపాడులో రీ పోలింగ్ జరిపించాల్సిందే
- సత్తెనపల్లిలో భారీ మెజార్టీతో గెలవబోతున్నా
- వైసీపీ అభ్యర్థి అంబటి రాంబాబు



సత్తెనపల్లి, మహానాడు:

పల్నాడు ప్రాంతంలో టీడీపీతో ఎన్నికల కమిషన్, పోలీసులు కుమ్మక్కయ్యారని సత్తెనపల్లి వైసీపీ అభ్యర్థి అంబటి రాంబాబు ఆరోపించారు. మంగళవారం వైసీపీ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ఉదయం 6 గంటల నుంచి అర్ధరాత్రి వరకు పోలింగ్ జరిగింది. సంక్షేమ పాలన మళ్లీ తెచ్చుకోవడానికి ప్రజలు ముందుకు వచ్చారు. ఓట్లశాతం పెరిగితే ప్రభుత్వ వ్యతిరేక ఓటు అనుకునే వాళ్లం, కానీ ఈసారి జగన్మోహన్ రెడ్డి కోసం తాపత్రయపడి మరీ ఓటు వేశారని వ్యాఖ్యానించారు. ఈ ఎన్నికల్లో మహిళలే ఎక్కువగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారని 70 శాతం మంది ఫ్యాన్ గుర్తుకే ఓటు వేశారని వివరించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, ఎల్లో మీడియా ఎన్ని ప్రయత్నాలు చేసినా రాష్ట్ర ప్రజలు వైసీపీ వైపే ఉన్నారు. సత్తెనపల్లిలో భారీ మెజారిటీతో గెలవబోతు న్నానని తెలిపారు. ఏ ఎన్నికల్లోనూ జరగని హింస ఈ ఎన్నికల్లో జరిగింది. డీజీపీ, ఐజీ, ఐపీఎస్‌లను మార్చారు. ఇంతమందిని మార్చినా నిష్పక్షపాతంగా ఎన్నికలు జరగలేదు. గొడవలు జరిగినపుడు పోలీసులకు ఫోన్ చేసినా గంటల తరబడి రీచ్ కాలేదు. పోలీసుల వైఫల్యం స్పష్టంగా కనపడుతుంది. నకరికల్లు ఎస్సై నన్ను అక్కడ తిరగటానికి వీల్లేదు అన్నారు. ఎస్పీకి కాల్ చేస్తే ఎలక్షన్ కమిషనర్ ఆదేశాల మేరకు నన్ను ఇంటికి వెళ్లిపో మన్నారు. కానీ నియోజకవర్గంలోని చాలా ప్రాంతాల్లో కన్నా లక్ష్మీనారాయణ తిరిగారు. కన్నా కుమారుడు మీ అంతు తేలుస్తా అని ఓటర్లను బెదిరించారు.

**ఆ సీఐ కుమ్మక్కయ్యాడు...**

సత్తెనపల్లి రూరల్ సీఐ రాంబాబు టీడీపీతో కుమ్మక్కయాడు. వారి దగ్గర డబ్బులు తీసుకుని స్వచ్ఛందంగా వారికి పనిచేశాడు. దమ్మాలపాడు బూత్‌లో పోలీసులను మేనేజ్ చేసి పక్కాగా ఓట్లు వేయించారు. ఈ విషయం ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేశా. ఎలక్షన్ కమిషనర్ రీ పోలింగ్ అవసరం లేదు అన్నారు. మళ్లీ కోరుతున్నా రీ పోలింగ్ జరిపిం చాల్సిందే. నా అల్లుడు ఉమేష్ కారుపై దాడి చేశారు. చీమలమర్రి, దమ్మాలపా డు, నాగసుపాడు, గుల్లపల్లి, మాదల సహా అనేక ప్రాంతాల్లో పోలింగ్ సక్రమంగా జరగలేదు. ఎన్నికల కమిషన్‌ను అక్కడి కెమెరాలు పరిశీలించాలని కోరుతున్నాను. కొన్ని చోట్ల పోలింగ్ అధికారులు కుమ్మక్కయ్యారు. ఎవరి ఓటు వాళ్లు వేస్తే సమస్య లేదు. అందరి ఓటు ఒక్కరే వేస్తే అది పద్ధతి కాదు. మోసగాడు చంద్రబాబును ఓడిరచి మొనగా డు జగన్‌ను గెలిపించబోతున్నారని స్పష్టం చేశారు.

### కారంపూడిలో అనుచరులతో
# పిన్నెల్లి సోదరుడి బీభత్సం

- టీడీపీ సానుభూతిపరుల ఇళ్లు, హోటళ్ల ధ్వంసం
- ఘర్షణలో సీఐ నారాయణస్వామికి తీవ్రగాయాలు
- మోహరించిన ఇరువర్గాలు...తీవ్ర ఉద్రిక్తత

కారంపూడి, మహానాడు:

కారంపూడి పట్టణంలో వైసీపీ నాయకులు బీభత్సం సృష్టిం చారు. ముందుగా మండలంలోని పేట సన్నగండ్ల గ్రామంలో సోమవారం రాత్రి కొందరు వైసీపీ నాయకులు ఇళ్లపై దాడులు జరగడంతో పరామర్శకు వచ్చిన ఎమ్మెల్యే పిన్నెల్లి సోదరులపై టీడీపీ శ్రేణులు రాయి విసిరటంతో వివాదం చెలరేగింది. దీంతో భారీ కాన్వాయ్‌లో రాడ్లు, కర్రలతో అనుచరులతో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరుడు వెంకటరామిరెడ్డి పట్టణంలో హల్‌చల్ చేశారు.

రోడ్డు వెంట కనిపించిన వారిపై దాడులు చేస్తూ టీడీపీ ఆఫీసును ధ్వంసం చేశారు. టీడీపీ సానుభూతి పరుల ఇళ్లు, హోటళ్లను ధ్వంసం చేశారు. ఈ ఘర్షణలో సీఐ నారాయణస్వామికి తీవ్రగాయాలయ్యాయి. మంగళవారం రాత్రి కూడా ఇంకా ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. టీడీపీ, వైసీపీ శ్రేణులు మోహరించాయి. కారం పూడిలో యుద్ధ వాతావరణం నెలకొంది.

# లబ్ధిదారులకు రూ.14 వేల కోట్లు జమ చేయండి

- ప్రభుత్వానికి అమరావతి బహుజన ఐకాస వినతి

అమరావతి, మహానాడు:

ఎన్నికల నిబంధనలను పురస్కరించుకుని ఎలక్షన్ కమిషన్ అభ్యంతరాలు నేపథ్యంలో ఆగిపోయిన రూ.14 వేల కోట్ల పైనే నగదును ప్రభుత్వం వెంటనే నవరత్నాల లబ్ధిదా రులకు జమ చేయాలని అమరావతి బహుజన ఐకాస అధ్యక్షుడు పోతుల బాలకోటయ్య మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శిని కోరారు. ఈ ఏడాది జనవరి నుంచి మార్చి వరకు ముఖ్యమంత్రి జగన్ ఆరుసార్లు బటన్ నొక్కారని, వైఎస్ఆర్ రైతు సబ్సిడీ, వైఎస్ఆర్ ఆసరా, విద్యా దీవెన, ఈబీసీ నేస్తం వంటి పథకాల ద్వారా దాదాపు 75 లక్షల మంది లబ్ధిదారు లకు రూ.14 వేల కోట్ల పైనే అందాల్సి ఉందన్నారు. ఎన్నికల షెడ్యూల్ నేపథ్యంలో ఈ మొత్తం డబ్బుల విడుదల ఆగిపోయా యిందని తెలిపారు. ఎన్నికలు ముగిసినందున లబ్ధిదారులకు డబ్బులు ఇచ్చేందుకు ఎలాంటి అభ్యంతరాలు ఉండవన్నారు. ఈ డబ్బులను వైసీపీ కాంట్రాక్టర్లకు బిల్లుల రూపేణా అందజేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి చొరవ తీసుకుని జమ చేయాలని కోరారు.

# రేవంత్ ఒక ఫేక్ ముఖ్యమంత్రి

- ఐదు నెలల్లో అప్పులతో సంక్షోభం
- కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ విలీనం ఖాయం
- బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కె.లక్ష్మణ్

హైదరాబాద్, మహానాడు:

పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీకి 370, ఎన్డీఏ కూటమికి 400 సీట్లు రాబోతున్నాయని పార్టీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్ ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లా డారు. కేంద్రంలో కాంగ్రెస్‌కు ప్రతిపక్ష హోదా కూడా దక్కదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి హామీలను, దేవళ్లపై పెట్టిన ఒట్టును ప్రజలు ఏ మాత్రం విశ్వసించలేదన్నారు. ఆరు గ్యారం టీలు అమలుకు నోచుకోవాలంటే రూ.2 లక్షల కోట్లు కావాలని వివరించారు. అయితే రాష్ట్రాన్ని మరింత అప్పులకుప్పగా మార్చి తెలంగాణను సంక్షోభంలోకి నెట్టబో తున్నారని ఘాటుగా స్పందించారు. ఐదు నెలల్లో రూ.16 వేల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని మరింత అప్పులకుప్పగా మార్చారని, విద్యుత్ కోతలు, నీటి కొరత, సాగునీటి రంగాలపై స్పష్టత లేకుండా పాలన జరుగుతోందన్నారు. సీఎం రేవంత్ సైతం కేసీఆర్ బాటలోనే నడుస్తున్నారని ఎద్దేవా చేశారు. హామీలు అమలు చేయకపోతే ప్రజలే కాదు.. కాంగ్రెస్ నేతలే తిరగబడుతారని లక్ష్మణ్ హెచ్చ రించారు. ఈ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ చచ్చిన పాములా మారిందని విమర్శించారు. డిపాజిట్లు దక్కడమే గగనమని తెలిపారు. భవిష్య త్తులో కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయడం ఖాయమన్నారు. తెలంగాణ వచ్చినప్పుడే బీఆర్ఎస్‌ను కాంగ్రెస్‌లో విలీనం చేస్తామని కేసీఆర్ కుటుంబంతో కలిసి సోనియా గాంధీ కాళ్ల ముందు మోకరిల్లిన సంగతిని గుర్తు చేశారు. రిజర్వేషన్ల విష యంలో కాంగ్రెస్ అబద్ధాలు ప్రచారం చేసినా ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఆ పార్టీని విశ్వసించ లేదన్నారు. ఫేక్ వీడియో తయారు చేసిన రేవంత్ రెడ్డి ఫేక్ సీఎం అని ఎద్దేవా చేశారు.

# తిరుపతి ఘటనను ఖండించిన చంద్రబాబు

- కత్తులు, రాడ్లతో దాడి చేస్తుంటే రక్షణ ఏది?
- ప్రజలకు, ప్రతిపక్షాలకు భద్రతలో పోలీసుల విఫలం
- ఎన్నికల సంఘం, డీజీపీ, ఎస్పీలు చర్యలు తీసుకోవాలని వినతి

అమరావతి, మహానాడు:

తిరుపతిలో చంద్రగిరి టీడీపీ అభ్యర్థి పులివర్తి నానిపై వైసీపీ గూండాల దాడిని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ట్విటర్ వేదికగా ఖండించారు. ఓటమికి భయపడి పిరికి పందలే ఈ చర్యలకు పాల్పడ్డారు. స్ట్రాంగ్ రూమ్ ఉన్న పద్మా వతి మహిళా యూనివర్సిటీలో 150 మంది వైసీపీ రౌడీలు కత్తులు, రాడ్లతో స్వైర విహారం చేస్తుంటే ఓటర్ల తీర్పునకు రక్షణ ఏదని ప్రశ్నించారు. పోలింగ్ రోజున హింసకు పాల్పడ్డారు. పోలింగ్ తర్వాత కూడా దాడులు చేస్తున్నారు. పోలీసులు దాడులను నివారించడంలో, ప్రజలు, ప్రతిపక్షాలకు భద్రత కల్పించడంలో విఫలం అయ్యారని విమర్శించారు. మరోవైపు మాచర్లలో కూడా హింసాత్మక ఘటనలు కొనసాగు తూనే ఉన్నాయి. తాడిపత్రిలో కూడా ఘర్షణలు జరుగు తున్నాయి. లా అండ్ ఆర్డర్ విషయంలో పోలీసుల తీరు సరిగా లేదు. ఎన్నికల సంఘం, డీజీపీ, ఎస్పీలు తక్షణం చర్యలు తీసుకోవాలని కోరారు.

# నీ పోలీసులే...హ్యాండిచ్చారా అంబటి?

- మహిళలు ఓటేశారంటే...పురుషులు వేయలేదనా?
- సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి, మహానాడు:

నీవు తెచ్చుకున్న పోలీసులు నీకే హ్యాండిచ్చారా అంబటి అంటూ సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ ప్రశ్నించారు. వైసీపీ అభ్యర్థి అంబటి రాంబాబు మంగళవారం చేసిన వ్యాఖ్య లపై సత్తెనపల్లిలో విలేఖరుల సమావేశంలో కన్నా స్పందించారు. అంబటి మాటల్లో ఓటమి స్పష్టంగా కనిపిస్తోంది. తన అవినీతి, అక్రమాలు, మహిళల పట్ల అసభ్య ప్రవర్తన, సొంత పార్టీ వాళ్లను మోసం చేయడం, నోటి దురుసుతనంతో ఓటమి భయం పట్టుకుని కొత్త పల్లవి అందుకుని జోకర్‌లా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. సత్తెనపల్లి నియోజకవర్గ ప్రజలు కూడా నవ్వుకుంటున్నారన్నారు. మహిళలు బారులు తీరి అంబటికి ఓట్లు వేశారంట అంటే పురుషులు వ్యతిరేకంగా వేసినట్లేగా? ఈ లాజిక్ మంత్రి ఎలా మరచిపోయాడు? అని ప్రశ్నించారు. సీఐలు, ఎస్సైలు, చివరకు కానిస్టేబు ల్ నుంచి మొత్తం పోలీసు సైన్యాన్ని తనకు అనుకూలంగా ఎన్నికలకు ముందే అంబటి రాంబాబు నియమించుకున్నాడు. ఇప్పుడు వాళ్లే వ్యతిరేకంగా పనిచేశారని చెప్పడం చూస్తుంటే తన ఓటమిని తానే ఒప్పు కున్నట్లు స్పష్టంగా అర్థమవుతుంది. తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలపై దాడులు చేసి పోలింగ్ బూత్‌లు ఆక్రమించి రిగ్గింగ్ చేసుకుని తాము శుద్ధ పూసలమని మాట్లాడటం చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. సైకో, రాక్షస పాలన అంతం కాబోతుం దని సంకేతం ప్రజలకు వచ్చేసింది.

ఇక సకల జనుల సంక్షేమాన్ని కోరే ప్రభుత్వం, పాలన త్వరలోనే సత్తెనపల్లిలో, ఆంధ్రప్రదేశ్‌లో రాబోతోందని స్పష్టం చేశారు.

# ప్రతిపక్ష హోదా పొందలేని స్థితిలో వైసీపీకి దక్కనున్న స్థానాలు!



నా తెలుగుజాతికి ఈరోజు ప్రత్యేక శుభోదయం. ఆత్మగౌరవంతో రాజకీయ చైతన్యంతో రాష్ట్రం నలుమూలలా వైసీపీ రాక్షసులను, కాలకేయులను, సైకోలను, అహంకారు లను తరిమి తరిమికొట్టిన నా తెలుగుజాతికి తెలుగు యువ తకు, తెలుగు మహిళలకు, జనసైనికులకు శుభాకాంక్షలు.

ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీకి కనీసం ప్రతిపక్ష హోదా కూడా రాని రీతిలో ఓట్లతో పోటెత్తి అమోఘమైన ప్రజాస్వామిక తీర్పును ఇచ్చిన ఆంధ్రులకు నమస్సుమాంజలులు. తెలుగు దేశం కూటమికి 155 నుంచి 160 సీట్లు, వైసీపీకి 15 నుంచి 21 అసెంబ్లీ సీట్లు, రెండు లేదా మూడు పార్లమెంటు సీట్లు వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. ఇది ఆ పార్టీ అధినేతకు అత్యంత కావాల్సిన, దేశంలో ఒక అత్యంత శక్తివంతమైన కార్పొరేట్ సంస్థ పలు రకాలుగా చేయించిన నిష్పక్షపాత ఎగ్జిట్ పోల్ ద్వారా వచ్చిన బలమైన అంచనా.

తెలంగాణ గడ్డ మీద కూడా అసాంఘిక, అరాచక దోపిడీ రాజకీయ పార్టీ భారాసను రాష్ట్రవ్యాప్తంగా తుంగలో తొక్కినట్లు మూడోస్థానంలోకి నెట్టి రాజకీయంగా సమాధి చేసిన తెలంగాణా ప్రజలకు నమోవాకములు. తెలుగునేల మీద రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రెండు అసాంఘిక, రాజకీయ అరాచక దోపిడీ శక్తులైన కల్వకుంట్ల, వైఎస్ కుటుంబాలకు రాజకీయంగా శాశ్వత సమాధి కట్టిన తెలుగుజాతికి శతకోటి వందనాలు. రాబోయే ఆరునెలల్లో బీఆర్ఎస్, వైసీపీ పార్టీలు రాజకీయంగా తెలుగు నేల మీద నుంచి శాశ్వతంగా కనుమరుగు కానున్నాయి.

- సువేరా

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
8
డిజిటల్ న్యూస్ పేపర్ బుధవారం 15, మే 2024

## రెంటచింతల ఎస్ఐ సస్పెన్షన్

అమరావతి,మహానాడు:

రెంటచింతల ఎస్ఐ నారాయణరెడ్డిని సస్పెండ్ చేస్తూ కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. నారాయణరెడ్డిపై డిపార్ట్‌మెంట్ ఎంక్వయిరీ చేసి 60 రోజుల్లోగా రిపోర్ట్ సబ్మిట్ చేయాలని ఆదేశించింది. ఆయనపై చార్జిషీట్‌ను ఎన్నికల సంఘం అనుమతి లేకుండా తొలగించకూడదని ఉత్తర్వుల్లో పేర్కొంది.

## పల్నాడులో 144 సెక్షన్

◆ మాచర్లకు అదనపు పోలీసు బలగాలు

అమరావతి, మహానాడు:

పల్నాడు జిల్లా వ్యాప్తంగా మంగళవారం సాయంత్రం 6 గంటల నుంచి 144 సెక్షన్ అమలులో ఉందని జిల్లా ఎన్నికల అధికారి లోతేటి శివశంకర్ వెల్లడిరచారు. ఎన్నికల నేపథ్యంలో ఘర్షణల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. మాచర్లకు అదనపు పోలీసు బలగాలను పంపుతున్నట్లు డీజీపీ మరో ప్రకటనలో వెల్లడిరచారు. మరి కొద్దిసేప ట్లోనే బలగాలు అక్కడకు చేరుకుంటాయని వెల్లడిరచారు. మాచర్లలో హింసాత్మక సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## సీబీఐ కోర్టులో జగన్‌కు ఊరట

ఢిల్లీ,మహానాడు:

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి సీబీఐ కోర్టులో ఊరట లభించింది. ఆయన విదేశీ పర్యటనకు సీబీఐ కోర్టు అనుమతిస్తూ తీర్పు చెప్పింది. జగన్ కుటుంబ సమేతంగా విదేశీ పర్యటనకు అనుమతి ఇవ్వాలని గతంలో కోర్టును కోరారు. దీనిపై మంగళవారం విచార ణ జరగ్గా ఈ నెల 17 నుంచి జూన్ 1 వరకు యూకే వెళ్లడానికి కోర్టు అనుమతి ఇచ్చింది.

## క్షతగాత్రులకు టీడీపీ నేతల పరామర్శ

వినుకొండ, మహానాడు:

వినుకొండ నియోజకవర్గంలో ఎన్నికలు సందర్భంగా వైసీపీ మూకలు చేసిన దాడుల్లో గాయపడి చికిత్స పొందుతున్న వారిని మంగళవారం వినుకొండ టీడీపీ అభ్యర్థి జి.వి.ఆం జనేయులు, నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి లావు కృష్ణదేవరాయలు, మాచర్ల అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

## నన్ను సరిగా వాడుకోవడం లేదు..

◆ బాబు, జగన్ శత్రువులు కాదు...శిష్యులే

◆ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్

విశాఖపట్నం:

ఈ ప్రభుత్వాలు తనను సరిగా వాడుకోవటం లేదని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ అన్నారు. విశాఖలో మంగళవారం విలేఖరుల సమావేశంలో ఆయ న మాట్లాడారు. ఈ ఎన్నికల్లో జగన్ ప్రభుత్వ వ్యతిరేక ఓటు బాగా పడిరదని చెప్పిన ఆయన విశాఖలో భారీగా ఓట్లు పోల్ అయ్యాయని తెలిపారు. విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మకాన్ని తానే అడ్డుకున్నా.. అది దేవుడి కృప వల్లే జరిగిందన్నారు. విశాఖ వైసీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ అంటే ఎవరికీ తెలియదని.. బొత్స కుటుంబంపై ఎన్నో అవినీతి, ఆరోపణలు ఉన్నాయని విమర్శించారు. ప్రత్యర్థులు డబ్బులు పంచినా తాను ఒక్క పైసా పంచలేదని చెప్పుకొచ్చారు. విశాఖ ప్రజలు మార్పును కోరారని, ఈసారి ఎన్నికల్లో తాను గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు.

తాను పార్లమెంటుకు వెళితే నరేంద్రమోదీ, రాహుల్ గాంధీ, మమతా బెనర్జీ అందరినీ కలుపుతానని తెలిపారు.

చంద్రబాబు, జగన్ ఎవరు సీఎం అయినా తనకు శత్రువులు కాదని...తన శిష్యులేనని చెప్పారు. మా నాన్నకు విశాఖ నార్త్‌లో ఓటు ఉంది..ఆయనకు సహాయకుడిగా వెళ్లాను...మా నాన్న జేడీ లక్ష్మీ నారాయణకు ఓటు వేశారని తెలిపారు. ఈవీఎంలు రీ ప్లేస్ కాకుండా చూడాలని జిల్లా ఎన్నికల అధికారిని కోరనున్నట్లు వివరించారు. తనకు మంచి కవరేజ్ ఇచ్చినందుకు ఏబీఎన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## పిన్నెల్లి సోదరుల అరాచకాలపై చర్యలేవి?

◆ టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు నక్కా ఆనంద్‌బాబు

గుంటూరు:

ఓటర్ల చైతన్యంతో ఏపీలో వైసీపీకి వ్యతిరేక ఫలితాలు సంకేతంగా దాడుల కు దిగుతున్నారని తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు నక్కా ఆనందబాబు అన్నారు. మంగళ వారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాచర్లలో పిన్నెల్లి సోదరులు పక్క రాష్ట్రం నుంచి గూండాలను పిలిపించి దారుణంగా వ్యవరిస్తున్నారన్నారు.

ఇప్పటికీ మాచ ర్లలో వైసీపీ గూండాలు దాడులకు సిద్ధంగా ఉన్నారని, పోలీసులకు సమాచారం ఇచ్చినా పట్టించుకోవడం లేదని తెలిపారు. ఇవాళ కారంపూడి దాడులపై పల్నాడు ఎస్పీకి ముందుగానే సమాచారం ఇచ్చినా స్పందన లేదు. దీంతో మూడు గంటల పాటు కారం పూడిలో వైసీపీ మూకలు విధ్వంసం సృష్టించారు. కారంపూడి తర్వాత దుర్గి మండలంలో దాడులు చేశారు. కమ్మ సామాజిక వర్గం ఉండే గ్రామాల్లో



దాడులు చేస్తున్నారు. పిన్నెల్లి సోదరులు సమాజంలో తిరగటానికి అనర్హులని మండిపడ్డారు. జగన్ ఇలాంటి అరాచక వాదులను ప్రోత్సహిస్తున్నారని, ప్రజల తీర్పు ఈవీఎంలలో సిద్ధంగా ఉందని వ్యాఖ్యానించారు.

## పులివెందులలో స్వేచ్ఛగా పోలింగ్: బీటెక్ రవి

పులివెందుల, మహానాడు:

పులివెందుల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి మంగళవారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. పులివెందులలో స్వేచ్ఛ యుత వాతావరణంలో ప్రశాంతంగా పోలింగ్‌కు సహకరించిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఓటర్లు కూడా తమకు స్వచ్ఛందంగా మద్దతు తెలిపారని, నిరుద్యోగులు, ఉద్యోగులు తరలివచ్చారని చెప్పారు. పులివెందుల ఎప్పుడూ జరగని విధంగా ఫ్రీ అండ్ ఫెయిర్ పోలింగ్ జరిగిందని వ్యాఖ్యానించారు. పోలీసులు జగన్ ముఖ్యమంత్రిగా ఉంటాడనే ఉద్దేశంతో అనుకూలంగా పని చేశారని, మా ఏజెంట్లను ప్రభావితం చేస్తుంటే ప్రేక్షక పాత్ర వహించారని తెలిపారు. పులివెం దులలో 20కి పైగా బూత్‌లలో ఎమ్మెల్యే ఓటు టీడీపీకి వేసుకోండి... ఎంపీ ఓటు వైసీపీ కి వేసుకుంటామని కొంతమంది ఏజెంట్లు ప్రలోభ పెట్టడం జరిగిందని తెలిపారు. షర్మిలమ్మ గెలుస్తుంది అనే ఉద్దేశంతోనే ఎంపీ ఓటు వైసీపీకి వేసుకుంటామని అన్నారా అని ప్రశ్నించారు.

సంక్షేమ పథకాలకు ఈసీ నిర్ణయంతో డబ్బులు ఆపారని, ఇప్పుడు లబ్ధిదారులకు జమ చేయకుండా సీఎస్‌ను అడ్డం పెట్టుకుని కాంట్రాక్టర్లకు ఆ డబ్బులు వేసుకునే ప్రయత్నాలు చేస్తారని విమర్శించారు.

## కేసీఆర్ డాక్టర్‌ను పక్కన పెట్టుకో...

◆ జూన్ 4న కరీంనగర్ ఫలితాల షాక్ తప్పదు

◆ బీజేపీ నేత బండి సంజయ్ వ్యాఖ్యలు

కరీంనగర్, మహానాడు:

కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్‌తో పాటు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు షాక్ ఇవ్వబోతున్నాయని, జూన్ 4న కేసీఆర్ డాక్టర్లను పక్కన పెట్టుకుంటే మంచిదని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ వ్యాఖ్యానించారు. ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో మంగళ వారం తన కార్యాలయంలో కార్యకర్తలతో కాసేపు ముచ్చటించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. తనను ఓడిరచేందు కు ముస్లింలంతా ఏకం కావాలంటూ కేసీఆర్ పిలుపునిచ్చారని, హిందువులంతా ఏకమైతే ఏ విధమైన ఫలితాలు వస్తాయో జూన్ 4న తేలుతుందన్నారు. ఓట్ల కోసం కాంగ్రెస్ నేతలు అనేక అడ్డదారులు తొక్కారు. ప్రభుత్వం ఇకన్నైనా హామీల అమలుకు విధివిధానా లు రూపొందించాలని, లేనిపక్షంలో ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. తమపై లేనిపోని అబద్ధాలను ప్రచారం చేసి ప్రజలను భయాందోళనలకు

గురిచేశారు.

రిజర్వేషన్లు, హైదరాబాద్ యూటీ విషయంలో పచ్చి అబద్ధాలాడారు. కాంగ్రెస్ వ్యవహార శైలియే వారి కొంప ముంచిందని పేర్కొన్నారు. ఎన్నికల్లో అక్రమాలు చేశారు. ఓటర్లకు నేరుగా మందు, మనీ పంపిణీ చేశారు. ఎన్నికల సంఘం అడ్డుకోవడంలో విఫలమైందన్నారు.

## ఓటమి భయంతో వైసీపీ దాడులు

◆ టీడీపీ నేత లుక్కా సాయిరాం ప్రసాద్‌గౌడ్

విజయవాడ, మహానాడు:

విజయవాడలోని జిల్లా పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావే శంలో రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ మాట్లాడా రు. చంద్రగిరి అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పులవర్తి నానిపై తిరుప తిలో జరిగిన హత్యాయత్నాన్ని, వైసీపీ దాడులను తీవ్రంగా ఖండించారు.

రాష్ట్రంలో ప్రజల ఓటింగ్ సరళి చూసి జగన్ రెడ్డి ప్రభుత్వం చిత్తుచిత్తుగా ఓడిపోతుందని తెలుసు కుని దాడులు చేయిస్తున్నారన్నారు. ఎన్నికలు జరిగిపోయిన పల్నాడు, తాడిపత్రి, చంద్ర గిరిలో ప్రధాన అభ్యర్థుల టార్గెట్‌గా దాడులు చేయడం, వాటిని అడ్డుకునే పోలీసు యం త్రాంగం లేకపోవడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేస్తుందన్నారు. జూన్ 4వ తేదీన కౌంటింగ్ రోజున వైసీపీ చిత్తు చిత్తుగా ఓడిపోతుందని, ఎన్డీఏ కూటమి

అత్యధిక సీట్లు గెలుస్తుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా బీసీ గౌడ్ సాధికారిక కన్వీనర్ పామర్తి కిషోర్‌బాబు పాల్గొన్నారు.

## తాడిపత్రిలో టీడీపీ నేతపై దాడి హేయం

◆ మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

మంగళగిరి, మహానాడు:

తాడిపత్రి పట్టణంలో టీడీపీ సీనియర్ నాయకుడు సూర్యముని ఇంటిపై వైసీపీ గూండాలు దాడి చేయడం అత్యంత హేయమైన చర్య అని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటనను విడుదల చేశారు. స్థానిక ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ గూండాలు దాడిలో పాల్గొనడాన్ని తీవ్రంగా ఖండించారు.

పోలిసులు ఎమ్మెల్యే పెద్దారెడ్డిపై కఠిన చర్యలు ఎందుకు తీసుకోలేకతున్నారని ప్రశ్నించారు. కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

### నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ

## ఉప ఎన్నికపై సీఎం సమీక్ష

హైదరాబాద్, మహానాడు:

నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. అందుబాటులో ఉన్న మూడు ఉమ్మడి జిల్లాల ముఖ్య నాయకులతో సీఎం సమావేశమయ్యారు.

ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో దృష్టి సారించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. మూడు ఉమ్మడి జిల్లాల్లో మొత్తం 34 ఎమ్మెల్యే స్థానాలు ఉండగా అందులో 33 స్థానాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలున్నారు. ఈ నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో కీలకంగా పనిచేసి ఎమ్మెల్సీ స్థానాన్ని కైవసం చేసుకోవాలన్నారు.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144